PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక చందా వివరాలు
విజయవాడపిన్ మార్కెట్ (ఆదివారపునంచికతోసహా)

	వెంటనుద్వారా రూ.పై.	పోస్టుద్వారా రూ.పై.
సంవత్సరం చందా	64·50	73·00
అర్ధ సంవత్సరం	32·25	36·50
3 నెలల చందా	16·50	18·25
నెల చందా	5·50	6·25

ప్రతి శుక్రవారం ఆంధ్రసచిత్ర వారపత్రిక
తప్పక చదవండి
కొత్త సీరియల్స్‌తో. వ్యంగ్య చిత్రాలతో. తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది.

ఉదయం *** విజయవాడ గురువారం 2-11-1972 Regd. H. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 59 సంచిక 207, 6 పుటలు వెల 16 పైసలు ఎక్‌సైజ్‌డ్యూటీ 2 పైసలు మొత్తం 18 పైసలు

303941

రాష్ట్రంలో శాంతి భద్రతల రక్షణకు ప్రభుత్వంచే కట్టుదిట్టమైన ఏర్పాట్లు

నక్సలైట్లకోసం ఉద్దేశించిన కేంద్ర రిజర్వు పోలీసు దళాలు వివిధ ప్రాంతాలకు తరలింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, నవంబర్ 1: ముల్కీ నిబంధనల గురించి చెలరేగిన వివాదంద్రష్ట్యా రాష్ట్రంలో శాంతి, భద్రతల పరిస్థితిని రాష్ట్ర ప్రభుత్వం జాగ్రత్తగా గమనిస్తోంది.

రాష్ట్ర హోంశాఖామంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు నేడీ విషయాన్ని పత్రికా విలేఖరులకు తెలియజేస్తూ, ఆంధ్రప్రాంతంలో రైళ్ళ రాకపోకలకు అంతరాయం కల్గించడం వంటి చెదురు మదురు సంఘటనలు మినహా మొత్తంమీద పరిస్థితి ఇంతవరకు ప్రశాంతంగానే వున్నదన్నారు. ఎక్కడంబునా ఎలాంటి అవాంచనీయ సంఘటన జరిగినా ఎదుర్కొడానికి ప్రభుత్వం పూర్తిగా సమాయత్తమయి వున్నదని ఆయన చెప్పారు.

నక్సలైట్ల బెడదను నివారించడం కోసం ఆంధ్రప్రదేశ్‌లో వుంచబడిన అయిదు కేంద్ర రిజర్వు బెటాలియన్లను, వివిధ ప్రాంతాలకు తరలించడం జరుగుతోందన్నారు. ఈలోగా పరిస్థితిని పోలీసు శాఖ మదింపు చేస్తున్నదన్నారు.

ప్రస్తుతం ఢిల్లీలో వున్న ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు రాష్ట్రంలోని పరిస్థితిగురించి టెలిఫోనులో శ్రీ కృష్ణమూర్తి నాయుడును నేటిఉదయం అడిగి తెలుసుకొన్నారు.

ఇదిలావుండగా ఆంధ్రప్రాంతంలోని వివిధ కళాశాలల పాఠశాలల విద్యార్థులు ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా సమ్మెను కొనసాగిస్తున్నారు. గుంటూరులో నేడు పాక్షికంగా హర్తాల్ జరిగింది. విజయవాడ, తదితర ప్రాంతాలలో విద్యార్థులు తరగతులకు గైరుహాజరయ్యారు.

ఆంధ్రలో పలుచోట్ల విద్యార్థుల సమ్మె

కడపలో విజయవంతంగా బంద్

కడప, నవంబరు 1: ముల్కీ నిబంధనల అమలుపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుకు నిరసనగా స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల, ఉన్నత పాఠశాలల విద్యార్థుల పిలుపును పురస్కరించుకొని నిన్న కడప పట్టణంలో బంద్ విజయవంతంగా జరిగింది. ఎలాంటి అవాంచనీయ సంఘటన జరుగలేదు. థియేటర్లు, హోటళ్ళు మూసివేయబడినాయి. బస్సులు నడపలేదు. పోలీసు బందోబస్తు ఆఖరుకు రైళ్ళ నిల్వల సాయంత్రవద్ద కూడా పెద్ద మొత్తం జరిగింది. డి. వస్. పి. శ్రీ శ్రీనివాసులు పర్యవేక్షకులుగా విద్యార్థుల ఆందోళన దృష్ట్యా పద్దుటూరులో ఆంధ్రప్రదేశ్ అవతరణ అన్నా రద్దు చేశారు. (స్వ.వి.)

జలదంకిలో

ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా నెల్లూరు జిల్లా కావలి తాలూకా జలదంకి గ్రామంలో ఉన్నత పాఠశాల విద్యార్థులు గత నెల 30 నుంచి సమ్మె చేస్తున్నారు. ప్రభుత్వం ఒక పరిష్కారమార్గాన్ని కనుగొనేవరకు సమ్మె చేయాలని విద్యార్థులు నిశ్చయించారు.

బంటుమిల్లి

బంటుమిల్లి: బంటుమిల్లిలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ముల్కీ నిబంధనలను రద్దు చేయాలని కోరుతూ నిరవధిక సమ్మె చేయదలిచారు.

మొవ్వలో

మొవ్వ: సుప్రీం కోర్టు తీర్పువల్ల ఆంధ్రప్రాంతంవారికి తీరని అన్యాయం జరగనున్నందుకు ఆందోళన ప్రకటిస్తూ మొవ్వ పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గత నెల 27 నుంచి సమ్మె చేస్తున్నారు. శ్రీకాకుళం, గోగినేనిపాలెం, ఘంటశాల, కొడాలి నిడుమోలు, భట్లపెనుమర్రు గ్రామాలలో కూడా విద్యార్థులు సమ్మె చేస్తున్నారు.

అచ్చంపేట

అచ్చంపేట: గుంటూరు జిల్లా అచ్చంపేటలో ఉన్నత పాఠశాల విద్యార్థులు అక్టోబర్ 29 నుంచి ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా సమ్మె చేస్తున్నారు. విద్యార్థులు గ్రామంలోని వివాదాలు చేస్తూ వూరేగింపు జరిపారు.

గిద్దలూరు

గిద్దలూరు: గిద్దలూరు జూనియర్ కళాశాల విద్యార్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా సమ్మె చేశారు.

మొన్న సాయంకాలం జరిగిన బహిరంగ సభలో ఆంధ్రులకు అన్యాయం జరగకుండా చూడవలసిన బాధ్యత ప్రధానమంత్రిపై వున్నదని పలువురు విద్యార్థి నాయకులు ప్రకటించారు.

తణుకు తాలూకాలో

తణుకు: తణుకు తాలూకాలో మొత్తం 30 ఉన్నత పాఠశాలల విద్యార్థులు, తణుకులోని కళాశాలల విద్యార్థులు గతనెల 28 నుంచి నిరవధిక సమ్మె చేస్తున్నారు. సమ్మె ప్రశాంతంగా జరుగుతోంది.

అక్టోబరు నెల కోటా బియ్యం

కేంద్రానికి రాష్ట్రం విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబరు 1: ఆంధ్రప్రదేశ్‌కు కేంద్రం అక్టోబర్‌కు కేటాయించిన 20 వేల టన్నుల బియ్యం ఇంకా రాలేదని, అక్టోబర్, నవంబర్ నెలలవి వెంటనే పంపించవలసిందిగా కేంద్రమంత్రి శ్రీ పిండేకు నిన్న చెప్పానని ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరా మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు చెప్పారు.

రాష్ట్ర అవసరాల దృష్ట్యా మంచి నన్న బియ్యం గూడా ఇక్కడి అవసరాలకే వుంచడమయినదని మంత్రి అన్నారు.

వ్యవసాయ కళాశాల వజ్రాసివేత

రాజేంద్రనగర్‌లో వ్యవసాయ కళాశాలల అవరణలో విద్యార్థులలో క్రమశిక్షణారాహిత్యం అవాంచనీయ సంఘటనలకు దారితీయడంతో వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులు ఆ కళాశాలను మూసివేయాలని నిర్ణయించారు. కొందరు విద్యార్థులు నిన్న వ్యవసాయ, పశు వైద్య, కళాశాల ప్రిన్సిపాల్ గదికి నిప్పు అంటించారని, ఆరు వేల రూపాయల మేరకు నష్టం జరిగిందని చెబుతున్నారు.

క్రమశిక్షణా రాహిత్యంతో వ్యవహరిస్తున్నందుకు వ్యవసాయ కళాశాల విద్యార్థులను కొందరిని "డిబార్" చేశారని, వారిలో ఒకరు ఆత్మహత్య చేసుకోబోగా సహాధ్యాయులు కాపాడారని, ఇది తెలిసిన కొందరు విద్యార్థులు ప్రిన్సిపాల్ గదికి వెళ్లి సిబ్బందిపై చేయి చేసుకున్నారని, సామాన్లను ధ్వంసం చేశారని తెలిసింది.

హైదరాబాదులో కొన్నిచోట్ల విద్యార్థుల గైరు హాజరు

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 1: "నమ్మక ద్రోహం దినం" జరుపాలన్న పిలుపును పురస్కరించుకుని నగరంలోని కొన్ని విద్యా సంస్థల్లో విద్యార్థులు నేడు తరగతులకు గైరు హాజరయ్యారు.

విద్యాసంస్థలు ఉన్న ప్రాంతాలలో పోలీసులు పహరా తిరుగుతున్నారు. కొన్ని పాఠశాలల వద్ద ఇతర కీలక స్థానాలలోను పోలీసు కాపలా ఏర్పాటయింది.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి అక్టోబర్ 30 వ తేదీన యోజనభవన్‌లో జరిగిన సంఘ సమావేశంలో ప్రసంగిస్తున్న దృశ్యం. ఈ చిత్రంలో ప్రణాళికాశాఖ మంత్రి శ్రీ డి. పి. ధర్, సహాయమంత్రి శ్రీ మోహన్‌ధారియాలను కూడా చూడవచ్చు.

విజయవాడ, గుంటూరు న్యాయవాదుల గైరుహాజరు:

ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా

గుంటూరు, నవంబరు 1: గుంటూరు న్యాయవాదుల సంఘం సర్వసభ్య సమావేశం నిన్న జరిగింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తెలంగాణా ప్రాంతంలో ఉద్యోగాల నియామకం విషయంలో బూజుపట్టిన ముల్కీ నిబంధనలను సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా అమలుజరపడానికి జరుగుతున్న ప్రయత్నాలకు నిరసనగా 1.11.72న కోర్టులకు గైరు హాజరు కావాలని ఈ సమావేశం నిర్ణయించినట్లు కార్యదర్శి శ్రీ పి. వి. ప్రసాద్ తెలియజేశారు.

పీడర గవర్నమెంటు గైరు హాజర

ముల్కీ నిబంధనలు అమలుకు సంబంధించి సుప్రీం కోర్టు తీర్పును నిరసిస్తూ 1.11.72న కోర్టులకు గైరు హాజరు కావాలని గుంటూరు న్యాయవాదుల సంఘం తీర్మానించింది.

విజయవాడలో

విజయవాడ, నవంబరు 1: ముల్కీ నిబంధనల రద్దును కోరుతూ నేడు విజయవాడ లాయర్లు కోర్టులకు గైర్‌హాజరైనారు. సంఘ ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు. వారు బట్టి నేడు విజయవాడలోని 9 కోర్టులకు కూడా కేసులు వస్తుంటాయి. ఈ న్యాయస్థానాలు ఖాళీగా ఉన్నట్టు కనుపించాయి. ఈ న్యాయస్థానాలు ఖాళీగా ఉన్నట్టు కనుపించాయి. ఇదిలావుండగా ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంఘం సమావేశం నిర్ణయించినట్లు కార్యదర్శి శ్రీ పి. వి. ప్రసాద్ తెలియజేశారు.

నర్సాపురం న్యాయవాదుల గైరుహాజరు

నర్సాపురం, నవంబరు 1: ముల్కీ నిబంధనలు నిరసనగా నర్సాపురం న్యాయవాదులు నేడు న్యాయస్థానాలకు గైరుహాజరయ్యారు.

బై. ఎస్. కళాశాల ఉన్నత పాఠశాల విద్యార్థులు నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నారు. గుడివాడలో రాయలీలమ బస్సులు కొన్ని నడపలేదని మొత్తం తిరిగి నడ్చారు. ఇతర

(మిగతా 2వ పేజీలో)

జలమార్గ వాణిజ్యం

భారత్-బంగ్లా ఒప్పందం

ఢాకా, నవంబరు 1: భారత, బంగ్లాదేశాల మధ్య జలమార్గాలగుండా వాణిజ్యం, రవాణా సౌకర్యాలు కలుగజేయుటానికై రెండుదేశాలు నేడు ఒక ఒప్పందంపై సంతకం చేశాయి.

పోయిన నెలలో భారత్—బంగ్లాదేశ్‌ల మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందాన్ని అనుసరించి నేడు ఈ పత్రంపై సంతకాలు జరిగాయి. నేడు కుదిరిన ఒప్పందం పక్షం రోజులలోగా అమలులోకి రాగలదని భావిస్తున్నారు.

నేటి ఒప్పందం అయిదు సంవత్సరాలవరకు అమలులో వుంటుంది. నేటి ఒప్పందంపై భారత నౌకాయాన శాఖ కార్యదర్శి శ్రీ పింపుట్కర్, బంగ్లాదేశ్ నౌకాయాన కార్యదర్శి శ్రీ సుల్తానుజ్జమాన్‌ఖాన్ సంతకాలు చేశారు.



ప్రస్తుత విపత్కర పరిస్థితులలో గాంధీజీ బోధనలే శరణ్యం

స్వాతంత్ర్యయోధులకు తామ్రపత్రాల బహూకరణ సందర్భంగా గవర్నర్ ఉద్బోధ

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాదు, నవంబరు1: గాంధిబోధల అధ్యయనం, ఆచరణ నేడు దేశం ఎదుర్కొంటున్న విపత్కర పరిస్థితులను అధిగమించడానికి పరిష్కారమని గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ నేడు ఉద్బోధించారు.

ఆంధ్రప్రదేశ్ అవతరణ సందర్భంగా రవీంద్రభారతిలో స్వాతంత్ర్య సమర యోధులకు గవర్నర్ శ్రీ దేశాయ్ తామ్రపత్రాలను బహూకరిస్తూ, గాంధిజీ ఆశయాలను అనుసరిస్తేనే నేటిలైన ఆర్థిక స్వాతంత్ర్యాన్ని సాధించగలమని పేర్కొన్నారు.

పంచాయితీరాజ్య శాఖమంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి సభకు అధ్యక్షత వహించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలనుంచి వచ్చిన దాదాపు 200 మంది స్వాతంత్ర్య యోధులకు గవర్నర్ తామ్రపత్రాలను అందజేశారు.

తామ్రపత్రాలను స్వీకరించిన వారిలో సర్వశ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య, గొతులచ్చన్న ఎస్. శంకరరెడ్డి, కొప్పెడి లింగరాజు, శ్రీమతి సంగం లక్ష్మీబాయ్, శ్రీమతి మేల్కోటే, శ్రీ రామకృష్ణయ్యాల్, శ్రీ వై. రామమూర్తి నాయుడు, ప్రభృతులు ఉన్నారు.

గవర్నర్ శ్రీ ఖండూభాయ్‌దేశాయ్ మాట్లాడుతూ గాంధిజీ, నెహ్రూ, సర్దార్‌పటేల్ గారల నిరాడంబర జీవితాన్ని ఆలవరచుకోవలసిందిగా, దేశంలోని మంత్రులకు మార్చారు. లోపభూయిష్టమైన ప్రస్తుత విద్యా విధానం స్థానికి రచన పునఃపరిశీలన చేయవలసిన అవశ్యకత ఎంతైనా ఉన్నదని గవర్నర్ వక్కాణించారు.

దేశ స్వాతంత్ర్యం కోసం అనేక త్యాగాలు చేసిన యోధుల ముందు మాట్లాడడము తమకు అమితోత్సాహాన్ని కలిగిస్తున్నదని గవర్నర్ అన్నారు.

1920, 30,42 పోరాటాలలో పాల్గొన్న యోధులు ఇక్కడ ఉన్నారు.

స్వాతంత్ర్యం వచ్చిన 25 ఏండ్ల తరువాతనైనా వారిని జ్ఞప్తి చేసుకోవడం ముదావహము. స్వాతంత్ర్యయోధులు ధనాన్ని, అధికారాన్ని ఆశించలేదు.

స్వాతంత్ర్య సాధనకోసం వారు అంకితమై పోయారు.

స్వాతంత్ర్య పోరాటంలో గాంధిజీ నాయకత్వములో విద్య, కర్తవ్యనిష్ఠ నిలిపిన్నదో అప్పుడు ఎట్టి విపత్తులులేవు. ఒకే సంస్కృతి అది భారతీయ సంస్కృతి. నాడు లక్షల లక్షల మంది త్యాగాలు చేయడానికి పోటీ పడ్డారు.

స్వాతంత్ర్యయోధులలో కొంత మంది రాజ్యాంగ పరిషత్తులో సభ్యత్వాలు వచ్చాయి. చాలా మంది నిర్లక్ష్యం చేయబడ్డారు.

కొంత మంది లేమితో, కష్టాదాలకు గురి అవుతున్నారు.

- లక్షలాది మంది గాంధి అడుగు జాడలలో

(మిగతా 2వ పేజీలో)

ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం

శ్రీ మండలి సందేశం

విజయవాడ, నవంబరు 1: ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సందర్భంగా రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖామాత్యులు శ్రీ మండలి వెంకటకృష్ణారావు నేటిమధ్యాహ్నం స్థానిక దినపత్రికా ప్రతినిధులకు అల్పాహార విందు చేశారు. రాష్ట్ర సమైక్యతా పరిధిలో యిప్పుడున్న సంక్షోభం పరిష్కారమై రాష్ట్రం ప్రగతి పథంలో ముందంజ వేయగలదన్న ఆకాంక్షను ఆయన యీ సందర్భంలో వ్యక్తం చేశారు. ప్రజలంతా యీ దృక్పథంతో పని చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి నన్నపనేని ఎం. ఎల్. ఎ. శ్రీమతి ఆనందాబాయి, సిటీ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పండూసాహెబ్‌లు హాజరైనారు.

ముల్కీ నిబంధనల అమలుకై

ఖమ్మంజిల్లా విద్యార్థుల ఆందోళన:

తరగతులకు గైరు హాజరు

కొత్తగూడెం, నవంబరు 1: ముల్కీ నిబంధనలను అమలు చేయాలని కోరుతూ ఖమ్మం జిల్లాలోని విద్యార్థులు నేడు తరగతులకు గైరు హాజరయ్యారు.

ముల్కీ నిబంధనల విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయడంలో జాప్యానికి నిరసనగా ఖమ్మం, మధిర ఎల్లందు, కల్లూరు, రామవరంలకు చెందిన విద్యార్థులు తరగతులకు గైరుహాజరైనట్లు ఇక్కడకు అందిన సమాచారం తెల్పుతోంది. కొత్తగూడెంలో ఆర్ట్స్, సైన్స్ కళాశాల, ఐ. టి. ఐ. మైనింగ్ ఇన్‌స్టిట్యూట్‌ల విద్యార్థులు తరగతులకు వెళ్లలేదు. విద్యార్థులు వాహనాలు ఎక్కి ముల్కీ నిబంధనలను అమలు చేయాలనీ, ముల్కీలు కాని వారు వెళ్లిపోవాలనీ నినాదాలు చేస్తూ పుర వీధులలో తిరిగారు. జిల్లావిద్యార్థుల కార్యాచరణసంఘం అధ్యక్షుడు శ్రీ వి. శాంతీరామ్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ ముల్కీ నిబంధనలను పూర్తిగా అమలు చేయాలనీ, ఆ నిబంధనలను పూర్తిగా అమలు చేయడం మినహా మరే పరిష్కారం ఈ ప్రాంతం విద్యార్థులకు ఆమోదనీయం కాదనీ అన్నారు. భాష పేరుతో ఒక వెనుకబడిన ప్రాంతాన్ని చట్టబద్ధమైన ఎలాంటి ప్రత్యేక సదుపాయాలు లేకుండా ఒక అభివృద్ధి చెందిన ప్రాంతంతో విలీనం చేయడం న్యాయ సమ్మతం కాదన్నారు. కొత్తగూడెం కళాశాల విద్యార్థుల సంఘం కార్యదర్శి శ్రీ లియాఖత్ అలీ ప్రత్యేక తెలంగాణా రాష్ట్రంఏర్పాటు కావాలని కోరారు. జిల్లా ప్రజాసమితి కార్యదర్శి శ్రీ కె. రామదాసు మాట్లాడుతూ గత అనుభవాన్నిబట్టి ఆంధ్ర నాయకులు 1969 నాటి అఖిలపక్ష ఒప్పందాన్ని, ప్రధాన రూపొందించిన తొమ్మిది అంశాల పథకాన్ని ప్రజాసమితి ఆరు అంశాల పథకాన్ని అమలు చేయలేక పోయారని స్పష్టమవుతోందనీ, సుప్రీం కోర్టు తీర్పు తమకు అనుకూలంగా లేకపోవడం వల్ల ఇప్పుడు వారు దానిని వ్యతిరేకిస్తున్నారనీ అన్నారు.

ముల్కీ నిబంధనలు తెలంగాణా ప్రజల ప్రాథమిక హక్కులను, వాటిని సంక్షిప్త పరచేందుకు గాని, మార్చేందుకు గాని కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు ఎలాంటి ప్రయత్నంచేసినా తెలంగాణా ప్రజలు ఆమోదించరనీ, వారు ఆ ప్రయత్నాలను గట్టిగా ప్రతిఘటించగలరనీ పేర్కొంటూ ఖమ్మం జిల్లా ఎస్. టి. ఐ. ఆ సంఘం ఒక తీర్మానం ఆమోదించింది

(స్వ.వి)

అమెరికాతో మళ్లీ సంప్రతింపులు

సత్తర వియత్నాంకు రష్యా, చైనాల సలహా

లండన్, నవంబరు 1: వియత్నామ్‌లో యుద్ధ విరమణపై సంతకాలు చేయవలసిన గడువు ముగిసినప్పటికీ తుది పరిష్కారం చేసుకునేందుకు అమెరికాతో సంప్రతింపులు కొనసాగించాలని చైనా, రష్యాలు ఉత్తర వియత్నామ్‌కు సలహా యిచ్చినట్లు బీబీసీ వర్గాల ద్వారా నిన్న ఇక్కడ తెలియవచ్చింది.

ఒప్పందం కుదుర్చుకొనడంలో అమెరికా జాగుచేసే ఎత్తుగడలు కొనసాగిస్తున్నందుకు రష్యా, చైనాలు విమర్శించాయి.

పారిస్‌లో కుదిరిన ముసాయిదా ఒప్పందం మినహాలను హనోయ్ గతవారం ప్రకటించింది. ముసాయిదా ఒప్పందంపై అక్టోబరు 31 తేదీన ఉభయపక్షాలు సంతకాలు చేయవలసి వున్నది. కాని అమెరికా సంతకం పెట్టడానికి నిరాకరించింది.

గడువు ముగిసినప్పటికీ సంప్రతింపులు కొనసాగించాలని రష్యా, చైనాలు హనోయ్‌కి సలహా యిచ్చాయి.

వియత్నామ్‌లో యుద్ధాన్ని అంతంచేయడం పట్ల రష్యా, చైనాలు ఆసక్తి చూపుతున్నవని దక్షిణాసియా వర్గాలు పేర్కొన్నాయి.

నిక్సన్ ప్రకటన

వాషింగ్టన్, నవంబరు 1: అధ్యక్షుడు నిక్సన్ వియత్నామ్‌లో సుస్థిరమైన శాంతిని కోరుతున్నారు. ఉత్తర వియత్నామ్ పెట్టిన గడువుతోగాని లేదా అమెరికాలో ఎన్నికలతోగాని వియత్నామ్‌లో శాంతి సమస్యను అయిన ముడిపెట్టడంలేదని వైట్ హౌస్ ప్రతినిధి రొనాల్డ్ జిగ్లర్ నిన్న ఇక్కడ చెప్పారు.

సముచితమైన ఒప్పందం కుదరడమే తమకు సంబంధించిన గడువనిఆయన అన్నారు.

తుది సంప్రతింపుల సమావేశం ఈ వారాంతంలో జరుగుతుందని, కొన్ని అపోహల తొలగించుకొనడానికి ఈ సమావేశంతోడ్పడగలదని వాషింగ్టన్‌లో పరిశీలకులు పేర్కొన్నారు.

ఆరు లేదా ఏడు సమస్యలను విపులంగా చర్చించడానికి కిసింగర్‌ను హనోయ్ ప్రతినిధులు కలుసుకోగలరని వైట్ హౌస్ అధికారులు నమ్ముతున్నారు.

కిసింగర్ శుక్రవారంనాడు పారిస్ వెడుతున్నట్లు తెలియవచ్చింది.

దక్షిణ వియత్నామ్‌ను కమ్యూనిస్టులకు అప్పగించే పద్ధతిలోనిలాంటి శాంతి ఒప్పందాన్ని తాను ఆమోదించబోనని దక్షిణ వియత్నామ్ అధ్యక్షుడు గుయెన్‌వాన్ థియు నేడు సైగాన్‌లో ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

విజయవాడ, గుంటూరు న్యాయవాదుల గైరుహాజరు:

ముల్కీ నిబంధనలకు వ్యతిరేకంగా

గుంటూరు, నవంబరు 1: గుంటూరు న్యాయవాదుల సంఘం సర్వసభ్య సమావేశం నిన్న జరిగింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తెలంగాణా ప్రాంతంలో ఉద్యోగాల నియామకం విషయంలో బూజుపట్టిన ముల్కీ నిబంధనలను సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా అమలుజరపడానికి జరుగుతున్న ప్రయత్నాలకు నిరసనగా 1.11.72న కోర్టులకు గైరు హాజరు కావాలని ఈ సమావేశం నిర్ణయించినట్లు కార్యదర్శి శ్రీ పి. వి. ప్రసాద్ తెలియజేశారు.

పీడర గవర్నమెంటు గైరు హాజర

ముల్కీ నిబంధనలు అమలుకు సంబంధించి సుప్రీం కోర్టు తీర్పును నిరసిస్తూ 1.11.72న కోర్టులకు గైరు హాజరు కావాలని గుంటూరు న్యాయవాదుల సంఘం తీర్మానించింది.

విజయవాడలో

విజయవాడ, నవంబరు 1: ముల్కీ నిబంధనల రద్దును కోరుతూ నేడు విజయవాడ లాయర్లు కోర్టులకు గైర్‌హాజరైనారు. సంఘ ప్రతినిధి ఒకరు పేర్కొన్నారు. వారు బట్టి నేడు విజయవాడలోని 9 కోర్టులకు కూడా కేసులు వస్తుంటాయి. ఈ న్యాయస్థానాలు ఖాళీగా ఉన్నట్టు కనుపించాయి. ఈ న్యాయస్థానాలు ఖాళీగా ఉన్నట్టు కనుపించాయి. ఇదిలావుండగా ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల సంఘం సమావేశం నిర్ణయించినట్లు కార్యదర్శి శ్రీ పి. వి. ప్రసాద్ తెలియజేశారు.

బై. ఎస్. కళాశాల ఉన్నత పాఠశాల విద్యార్థులు నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నారు. గుడివాడలో రాయలీలమ బస్సులు కొన్ని నడపలేదని మొత్తం తిరిగి నడ్చారు. ఇతర

(మిగతా 2వ పేజీలో)

నర్సాపురం న్యాయవాదుల గైరుహాజరు

నర్సాపురం, నవంబరు 1: ముల్కీ నిబంధనలు నిరసనగా నర్సాపురం న్యాయవాదులు నేడు న్యాయస్థానాలకు గైరుహాజరయ్యారు.

బై. ఎస్. కళాశాల ఉన్నత పాఠశాల విద్యార్థులు నిరవధిక సమ్మెను కొనసాగిస్తున్నారు. గుడివాడలో రాయలీలమ బస్సులు కొన్ని నడపలేదని మొత్తం తిరిగి నడ్చారు. ఇతర

(మిగతా 2వ పేజీలో)

ప్రభుత్వ ముద్రణాలయంలో ఆంధ్ర నిధుల దుర్వినియోగం

—శ్రీ పి. వి. హనుమంతరావు ప్రకటన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 1: ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వం ముద్రణాలయం ఆంధ్ర నిధుల దుర్వినియోగం, ఆంధ్రులకు ఉద్యోగావకాశాల నిర్లక్ష్యం గురించి, ఆంధ్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ పి. వి. హనుమంతరావు ఒక ప్రకటనలో ఇలా తెలియజేశారు.

"1970 డిసెంబరు 10 వ తేదీ అసెంబ్లీలో ప్రకటించిన ప్రభుత్వ రేజిల ప్రకారం హైదరాబాద్‌లోని ప్రభుత్వ ముద్రణాలయంలో పని చేయుచున్న సిబ్బంది మొత్తం 2,140 కి గాను, ఆంధ్రులు 211 మంది మాత్రమే వున్నారు. మిగతా వారు తెలంగాణా ప్రాంతీయులు. అయినప్పటికీ 1972-73 తాత్కాలిక బడ్జెటులో (కర్నూలు ఎస్టేట్‌లో కలిపి) దాదాపు 811 మంది ఆంధ్రులకు 81 లక్షల ఖర్చుచూపి, 1921 మంది తెలంగాణా వాసులకు 40 లక్షల ఖర్చు చూపివున్నారు. ఈ శాఖలో ఈ విధంగా గత పది సంవత్సరములనుండి జరుగుచున్నది.

"ఇదంగా రెగ్యులర్ ప్రెస్ సిబ్బంది దాదాపు 600 మందికి, ఆంధ్రులు 60 మంది మాత్రమే వున్నారు. కాని ఖర్చు మాత్రము ఆంధ్రులకు రు. 47 లక్షలు, తెలంగాణా వాసులకు రు. 27 లక్షలు చూపి వున్నారు. ఈ విధంగా ఖర్చులు నూటుపలచడం ఆంధ్రుల దాదాపు ఒకోటి చూపాయలు ప్రతి సంవత్సరం లక్షల కొలదిగనున్నట్లు చిత్రీకరిస్తున్నారు.

ముల్కీ నిబంధనలు, ప్రెస్‌లు అన్నియు హైదరాబాద్‌లోనే కేంద్రీకృతమై వుండుటు, స్థానిక ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజి ద్వారా ఉద్యోగులను భర్తీ చేయుటవలన యీ విధంగా జరుగుతున్నది. వీటిని సరిదిద్దుటకు మేము ఈ క్రింది సూచనలను శ్రీ వై. బి. చవాన్‌కు విజ్ఞాపన పత్రం సమర్పించాము.

రాజమండ్రి, విజయవాడలో రెండు ప్రెస్‌లను ప్రభుత్వం వెంటనే నెలకొల్పాలి. పాట్య పుస్తకాల ముద్రణాలయం బాంచి ఒక దానిని పేపరు మిల్లు వున్న రాజమండ్రిలో వెంటనే ప్రభుత్వం నెలకొల్పాలి."

అకోలాకు ప్రధానిరాక

అకోలా, నవంబరు 1: మహారాష్ట్రంలో రెండు రోజుల పర్యటనకై ప్రధాని శ్రీమతి గాంధి నేటి ఉదయం ఇచ్చటకు వచ్చారు.

సిమోనీ విమానాశ్రయంలో ఆవిడకు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, అకోలా పురపాలకసంఘం అధ్యక్షుడు ప్రభృతులు స్వాగతం ఇచ్చారు.

లాల్‌బహదూర్ స్టేడియంలో జరిగిన విద్యార్థి యువజన రాంగోను సభతోపాటు జరిగిన బ్రహ్మాండమైన బహిరంగసభలో శ్రీమతి గాంధి ప్రసంగించిన తరువాత హెలికాప్టర్‌లో ధర్మపురికి బయలుదేరారు. అక్కడ ఆదివాసులు సమావేశంలో ప్రసంగిస్తారు.

ధర్మపురిలో ప్రధాని నేటి పొద్దుతూకి తిరిగివచ్చి బొంబాయి బయలుదేరివెళతారు. ఉదయంనుండిఇక్కడ వర్షంకురుస్తూనేవుంది.

తమ్మిడిశెట్టి

జ్యోతిషము

బాలాంజనేయ ప్రశ్న
12 నెలలు జాతకము రు. 2/— ప్రశ్నలు 3. రు 2/— వి. పి. పి. చారి ఆదనము. పూర్తి పేరు, సమారువయస్సు, తాలు వ్రాసిన తేది, క్షేమము తెలిసిన వాలును. నామమాన్ జ్యోతిషాలయము, 2వ లైను, వల్లూరి వారితోట, పోస్ట్ నెం.21406 గుంటూరు—2

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటి బోర్డు
టెండరు నోటీసు

చిత్తూరుజిల్లా, పెద్దమండ్యం 33/11 కె. వి. సబ్‌స్టేషన్ వద్ద కంట్రోలు రూమ్ నిర్మించుటకు సీలువేసిన టెండర్లు తేది 13—11—72 సాయంత్రం 3 గంటలవరకు దాఖలు చేయగోరబడుచున్నవి. సదరు టెండర్లు అదే దినమున హాజరుకాగోరిన టెండరర్ల సమక్షమున సా. 3—30 గంటలకు తెరువబడును. టెండరు డాకుమెంట్లు పొందగోరువారు వానిని ఈ క్రింది సంతకముదారుని ఆఫీసునుండి తేది 3.11.72 నుండి 10.11.72 వరకు పని దినములలో ఏనాడైనను, పెట్టు ఒక్కటికి రు. 5.15 వంతున, డివిజనల్ ఇంజినీర్, ఆపరేషన్, మదనపల్లి వారికి స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా, మదనపల్లిలో మాత్రమే చెల్లించబడునట్లు డిమాండ్ డ్రాఫ్ట్ రూపమున చెల్లించి పొందవచ్చును. మరి ఏ ఇతర రూపమునగాని, టెండరు స్పెసిఫికేషన్ ఖరీదునకు చేయబడు చెల్లింపులు అంగీకరింపబడవు. టెండరు డాకుమెంటు పొందుటకు మరియు వానిని సకాలములో దాఖలు చేయుట, టెండరరు యొక్క బాధ్యతయే.

ఏ కారణములను తెలుపక, ఏ టెండరునైనా లేక అన్ని టెండర్లనైనా నిరాకరించు హక్కు డివిజనల్ ఇంజినీరు, ఆపరేషన్, మదనపల్లివారు రిజర్వు చేసుకొనియున్నారు.

కె. ఆదిశేషారెడ్డి,
పోస్ట్ నెం. 194 } డివిజనల్ ఇంజినీరు,
మదనపల్లి } ఆపరేషన్, మదనపల్లి.

రేడియో ఇంజనీరింగు

మీరు ఇంటియందుండే స్వయముగా రేడియో తయారుచేయ తెలుగు భాషయందే నేర్చుకొని సంస్థ. మా పాఠశాలయందు ప్రవేశించ వెంటనే 1 రూపాయి మనియార్డరు చేసి మా ప్రింటెడు ప్రాస్పెక్టస్‌ను పొందండి.
NANDAGOPAL RADIO HOME, 29, KappalPoluChettySt, Madras-21

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అటవీ శాఖ

ఏలూరు ఫారెస్టు డివిజనులోని బీడీ ఆకులు తే. 29—11—72వ తేదీ ఉదయము 11 గంటల మండి ఏలూరుజిల్లా ఫారెస్టు ఆఫీసు నందు బహిరంగముగా వేలము చేయబడును. వేలము నియమములు ఏలూరు జిల్లా అటవీ అధికారి కార్యాలయములో ఆఫీసు పని దినములందు పాటగలరు.

జిల్లా అటవీశాఖాధికారి,
ఏలూరు.

Account test Andhra pradesh) Special . Departmental tests, Summaries & Previous years, Questions / Answers available. Account Test Institute. Post Box 760, Madras-8.

వేలం పకటన

జె. పుక్‌రాజు & కంపెనీ 8/164 బజారు వీధి, తిరుపతి లైసెన్స్‌నెం.CGR—2 వద్ద కుదువ వుంచిన వగలువాయిదాపోయినప్పటికిన్ని వానను తీసుకుపోని కుదువ నగలను తిరుపతి కొత్తవీధి నెం. 8—3—263 ఇంటివద్ద 18—11—72వతేదీనఉదయం10గంటల నుండి వాచే బహిరంగ వేలంవేయబడును.

ఇట్లు, నటకల శ్రీరాములుశెట్టి,
ప్రభుత్వము అనుమతించిన వేలందార
12—6—144 బజారు వీధి, చిత్తూరు.

వేలం ప్రకటన

జె. పి. సోహన్‌రాజు & కంపెని నెం. 19 బజారు వీధి, తిరుపతి లైసెన్సు నెం. 10/CGR/70—71. వీరివద్ద కుదువవుంచిన నగలు వాయిదా పోయినప్పటికిన్ని వానను తీసుకుపోని కుదువ నగలను తిరుపతి, కొత్తవీధి నెం.8—3—263 ఇంటివద్ద 20.11.72 తేదీన ఉ. 10గం.నుండి వాచే బహిరంగవేలం వేయబడును. నటకల శ్రీరాములు శెట్టి,
ప్రభుత్వము అనుమతించిన వేలందార
12—6—144, బజారు వీధి, చిత్తూరు

ఏజెంట్లు కావలెను

ఈ క్రింది పూళ్లలో ఆంధ్రపత్రిక దిన పత్రిక, వచిత్ర వారపత్రిక మరియు భారతి అను వారి స్వంత బాధ్యతపై విక్రయించు టకు న్యూస్ పేపర్లు కావలెను.

ఊరు		జిల్లా
పూళ	—	పశ్చిమ గోదావరి
ధర్మాజిగూడెం	—	,,
కామవరపుకోట	—	,,
విజయరాయ్	—	,,

మేనేజరు, ఆంధ్రపత్రిక

ప్రకటన

ఒంగోలు సంతపేట ఆంజనేయస్వామివారి వీధి 6వ వార్డు 15వ బ్లాకు సర్వే 649 నెంబరులో సుమారు 100 గడులు ఖాళీ స్థలం ఇందులోని మేడను మేము, రాయవేలూరి వెంకట్రామారావువద్ద విక్రయించు కొనుటకు ఏర్పాటు చేసుకున్నాము. ఇందును గురించి ఎవరికైనా, ఏ విధమైన ఆక్షేపణ లున్నను, వారం రోజులలోగా నాకు తెలుప వలసినది. ఆ పిదప మా విక్రయమును గురించి చేయు ఆక్షేపణలు మా విక్రయమును భంగపరుపజాలవు.

ఇట్లు
గోరంట్ల రాజకుమారి,
భర్త: చెంచు పున్నయ్య,
సంతపేట, ఒంగోలు తేది28—10—72.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
వి. డబ్ల్యు. డి. (భవన రవాదార్లు శాఖ)
టెండరు నోటీసు నెం. 15—12—72—73 తేది 18—10—72

ఈ దిగువ పేర్కొనబడిన పనికి లమ్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై శ్రీ సూపరిన్‌టెండింగు ఇంజినీరు, భవన రవాదార్లు శాఖ, కాకినాడ సర్కిలు, కాకినాడ వారిచే సీలువేసిన టెండర్లు, నమోదుచేయబడిన పని కెదురుగా మదహరించబడిన తరగతులకు చెందిన కాంట్రాక్టర్ల పద్దమండి మరియు పేరు పొందిన కంపెనీల పద్దమండి ది. 7—12—72 సాయంత్రము 3.00 గంటల వరకు తీసుకొనబడును. అదేరోజున 3.30 గంటలకు టెండర్లు తెరువబడును.

క్ర. సంఖ్య	పని పేరు	ప్రథమ ధరావతు, సొమ్ము	ధరావతు సొమ్ము మరు ఖాతాకు కట్టవలసినది	టెండరు షెడ్యూలు ఖరీదు అమ్మకపు మొత్తం	పని పూర్తి చేయవలసిన కాలము	టెండరు షెడ్యూలు అమ్మే తేదీ మరియు సమయము	టెండరు తెరువబడు తేదీ మరియు సమయము
	మెయిన్ వర్కు :— పామర్రు పాలకొల్లు రోడ్డుపై (చిన్న) వంతెనలు తిరిగి నిర్మించుట.						
1.	సబ్ వర్కు:— భీమవరం పాలకొల్లు రోడ్డు (మైలు 65/3) కి.మీ 23లో 2 వంతెనలు పునర్నిర్మాణము.	రూ. 14500	స్పెక్ట్రాటిక్ యింజినీరు అండ్ బి సెక్షను డివిజన్ భీమవరం	రు. 103/—	నంత్రెండు నెలలు	ఒకటి, రెండు తరగతులు	
2.	సబ్ వర్కు:— భీమవరం పాలకొల్లు రోడ్డు (మైలు 53/2) కి. మీ 4 లో వంతెన పునర్నిర్మాణము.	రూ. 9500	—డిటో—	రు. 103/—	నంత్రెండు నెలలు	ఒకటి, రెండు తరగతులు	
3.	సబ్ వర్కు:— భీమవరం గుడివాడ రోడ్డు (మైలు 42/2) కి.మీ 14.7 లో రుద్రయ్య కోడ్ మీద వంతెన పునర్నిర్మాణము.	రూ. 5000	—డిటో—	రు. 103/—	నంత్రెండు నెలలు	ఒకటి, రెండు తరగతులు	

టెండరు పత్రముల కొరకు దరఖాస్తులను శ్రీ సూపరిన్‌టెండింగు ఇంజినీరు, పి.డబ్ల్యు.డి., ఆర్ అండ్ బి, కాకినాడ సర్కిలు, కాకినాడ వారికి పంపుచు వాటితోపాటు చలాను వెర్జేశింపబడిన మొత్తమునకు "పి.డబ్ల్యు. III అదర్ రిమిటెన్సెస్" జమకు పైన పేర్కొన్న బడిన ఆయా మొత్తములను ఆయా ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు వారికి జమచేసి వాటితో నమోదు చేయబడిన దృవ పత్రముల నకలు పంపుచు ది. 25—11—72 సాయంత్రము 5 గంటల లోపున చేరునట్లు పంపవలెను. టెండరు పత్రములు ది. 27—11—72 నుండి 4—12—72 వరకు శ్రీ సూపరిన్‌టెండింగు ఇంజినీరు, పి. డబ్ల్యు.డి., భవన రవాదార్లు శాఖ, కాకినాడ సర్కిలు, కాకినాడ నుండి పొందవచ్చును.

శ్రీ సూపరిన్‌టెండింగు ఇంజినీరువారు ఏ కారణమునైనను తగిన విధముగా నిరూపించ నవసరము లేకయే, తమ ఇష్టమునుబట్టి ఏ టెండరునైనను తిరస్కరించుటకు అధికార మును పొందియున్నారు. ఎట్టి పరిస్థితులలోను టెండరు పత్రముల కొరకు జమచేసిన డిమ్మి వాపసు ఇవ్వబడదు. టెండరు పత్రములు పోస్టుద్వారా పంపబడవు.

టి. కృష్ణమూర్తి,
సూపరిన్‌టెండింగు ఇంజినీరు, పి.డబ్ల్యు.డి.,
భవన రవాదార్లు శాఖ, కాకినాడ సర్కిలు, కాకినాడ.

సూక్ష్మజీవులవల్ల వక్షోజ కాన్సర్ సంభవం: శాస్త్రవేత్తల పరిశోధన

న్యూఢిల్లీ, నవంబరు 1 : సూక్ష్మ జీవులవలన వక్షోజాల కాన్సర్ సంభవిస్తుందని బొంబాయిలో కాన్సర్ పరిశోధనాలయంలో శాస్త్రవేత్తలు కనుగొన్నారు.

పరిశోధనకై కొంతమంది హిందూ స్త్రీలు, పార్శీ స్త్రీలనుండి గైకొన్న పాలలో శాస్త్రవేత్తలకు సూక్ష్మ జీవులవంటివి కనపడ్డాయి.

బొంబాయిలోని తాతా ప్రాథమిక పరిశోధనా సంస్థ, కాన్సర్ పరిశోధనా సంస్థలోని శాస్త్రవేత్తల బృందం వారు వక్షోజాల కాన్సర్ గురించి జరిపిన పరిశోధనలో ఈ కొత్త అంశాలు వెల్లడైనాయి. శాస్త్రవేత్తలు కనుగొన్న అంశాలను 'నేచర్' అనే పత్రికలో వ్యాసంగా వ్రాశారు.

వక్షోజాల కాన్సర్ వ్యాధి సూక్ష్మ జీవుల వలననే సంభవించేటట్లయితే దీనిని నిరోధించడానికి సూది మందునుగాని, మందులను గాని కనిపెట్ట దానికి వీలుంటుందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

తాతా పరిశోధన సంస్థలకు చెందిన డా. దాస్ అయిన సమాచారులు కలిసి అనుసంధానంగా వక్షోజ కాన్సర్ వ్యాధి ఉన్న కుటుంబాలలోని స్త్రీ నుండిపాలు సేకరించి, వాటిలో సూక్ష్మ జీవులవంటివి ఉన్నాయేమోనని పరిశోధన సాగించారు.

వక్షోజ కాన్సర్ వ్యాధి సూక్ష్మజీవులు వలనవస్తే ఈ సూక్ష్మజీవులు పాలలో కూడా ఉండి ఉంటాయనే వారు విశ్వసించారు.

వక్షోజ కాన్సర్ వ్యాధి ఎక్కువగా ఉన్న పార్శీ స్త్రీలనుండి ఎక్కువ పాలను సేకరించడానికి శాస్త్రవేత్తలు ప్రయత్నంచేశారు. పార్శీ స్త్రీలనుండి పాలు ఎక్కువగా లభ్యం కాకపోయే టప్పటికి, శాస్త్రవేత్తలు హిందూ స్త్రీల పాలకై ప్రయత్నాలు ప్రారంభించారు.

స్త్రీల పాలలో "రివర్స్ ట్రాన్స్ క్రిప్టేజ్" అనే ఎంజైమ్ కోసరం శాస్త్రవేత్తలు ప్రయత్నించారు. ఈ రివర్స్ ట్రాన్స్‌క్రిప్టేజ్‌నే ఆర్.టి. అని కూడా పిలుస్తారు.

లోగడ ఎలుకలు, కోతులు మొదలైనవాటిలో కాన్సర్ వ్యాధి రావడానికి కారణభూతమైన 30 రకాల సూక్ష్మజీవులలో ఈ 'ఆర్. టి.' కని పించింది. ఈ జంతువులకు వచ్చిన కన్సర్ వ్యాధి మానవులకు కూడా లోగడ వచ్చినట్లు కనుగొన్నారు. అందు చేత మానవ పాలలో ఈ 'ఆర్.టి.' గనుక కనిపిస్తే కాన్సర్ సూక్ష్మ జీవులు ఉండే అవకాశం బాగా ఉందని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

పార్శీ స్త్రీలనుండి తీసుకున్న శాంపిల్స్ పద్నాలుగింటిలో నాలుగింటిలోనూ, హిందూ స్త్రీల పాల శాంపిల్స్‌లో పదింటికి అయిదింటిలోను ఈ ఆర్. టి. కనిపించాయి. దానివలన హిందూ స్త్రీలలో వక్షోజ కాన్సర్ ప్రమాదం ఎక్కువగా ఉన్నదని భావిస్తున్నారు.

రోడ్లు, భవనాల ఇంజినీర్ల సంఘం నూతన కార్యవర్గం

"ఆంధ్రపత్రిక" ప్రతినిధి

హైదరాబాద్, నవంబరు 1 :ఆంధ్రప్రదేశ్ రోడ్లు, భవనాల ఇంజినీర్ల సంఘం నాల్గవ వార్షిక సర్వసభ్య సమావేశం ఇటీవల, ఇక్కడ జ్యూబిలీ హాలులో జరిగింది. సమావేశానికి ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రారంభోత్సవం చేశారు. సంఘం అధ్యక్షులు శ్రీ ఆర్. ఎస్. శ్రీరామమూర్తి స్వాగతం పలికారు. సంఘ కార్యకలాపాల గురించి కార్యదర్శి శ్రీ సి హెచ్. పి. శాస్త్రి వివేదికను చదివారు.

ఈ దిగువ కార్యవర్గ పదవీ నిర్వాహకులు ఎన్నిక అయినారు:

అధ్యక్షులు : శ్రీ కె. కృష్ణమోహనరావు, సూపరింటెండెంట్ ఇంజనీరు, హెడ్‌క్వార్టర్సు సర్కిల్: ఉపాధ్యక్షులు. రోడ్లు భవనాల డిజైన్సు సూపరింటెండెంటు ఇంజనీరు శ్రీ జె. వి. ప్రసాద్, రోడ్లు, భవనాల డిప్యూటీ చీఫ్ ఇంజనీరు శ్రీ వి. రాఘవన్ వీరిరువురు ఉపాధ్యక్షులు. ప్రధాన కార్యదర్శి: రోడ్లు భవనాల హైదరాబాద్ సెంట్రల్ బిల్డింగ్స్ డివిజన్ డిప్యూటీ చీఫ్ ఇంజనీరు శ్రీ కె. వెంకటనారాయణ, సంయుక్త కార్యదర్శి : శ్రీ ఆర్. రాజగోపాల్ చీఫ్ ఇంజనీర్ ఆఫీసు కోశాధికారి శ్రీ వై. శ్రీహరి, చీఫ్ ఇంజనీరు ఆఫీసు.

సభ్యులు : శ్రీయుతులు డి. రాధాకృష్ణమూర్తి, జి. జగన్మోహనరావు, ఎన్. సుబ్బారెడ్డి, పి. భాస్కరరావు, టి. కిష్టయ్య, జి. సత్యనారాయణ, ఎల్. కుటుంబరావు.

సంయుక్త కార్యదర్శి శ్రీ ఆర్. పి. ఎస్. మూర్తి వందన సమర్పణ చేశారు.

—:o:—

ఇస్తాన్‌బుల్, నవంబరు 1: పశ్చిమ టర్కీలో ఎస్కిసెహిర్ వద్ద నిన్న రెండు రైలు బండ్లు ఢీకొన్న కారణంగా 20 మందికి పైగా జనం మరణించారు. సుమారు 50 మంది గాయపడ్డారు.

ఒక్కక్షణం

మనో శాంతినీ, ఆత్మవికాసాన్నీ, శాశ్వతానందాన్నీ, ప్రసాదించే పవిత్ర మూర్తిని గూర్చి తెలుసుకోగోరుతున్నారా? ఉచిత పత్రికకు నేడే వ్రాయండి.
పి. బి. నెం. 1588, సికింద్రాబాదు—3.


ఆరోగ్యంగా వుండేందుకుమార్గ దర్శకులు
డా॥ రాయ్
Govt. Regd)
సెక్స్ స్పెషలిస్టు
(గుప్త రోగ నివారణ నిపుణులు) సంప్రదించువేళలు: ఉ.8—1,సా.4—9.30
రాయ్ మెడికల్ హాల్
అలంకార్ టాకీస్ ఎదుట, విజయవాడ—3
ఫోన్ : 74658

వేలము నోటీసు

మొగల్తూరు సమితిలో నిర్వహించబడిన కమ్మరం, వడ్రంగం, కార్మాగారాలు చెందిన యీ క్రింది సుదహరించిన సామాన్లు 17—11—72తేదీన ఉదయం 11.00 గంటలకు సమితి సత్రమువద్ద మొగల్తూరు బ్లాకు అభివృద్ధి అధికారిగారిచే బహిరంగముగా వేలము వేయబడును.

1. కర్ర కోత మిషను.
2. డ్రిల్లింగు మిషన్లు.
3. చేతి పనిముట్లు వగైరా.

యీ వేలమునకు సంబంధించిన షరతులకు, యితర వివరములకు బ్లాకు ఆఫీసు, మొగల్తూరులో ఆఫీసు పని వేళలలో తెలుసుకొనవచ్చును.

(Sd.) G. Ch. Radhakrishna,
Block development officer,
P. S., Mogaltur.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ప్రజాపనుల శాఖ – మురుగునీటి పథకము విభాగము
సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయము,
స్పెషల్ డ్రయినేజి సర్కిల్, చీరాల, ప్రకాశం జిల్లా.

టెండరు నోటీసు నెం. 15/72-73 తేది 19-10-72

ఈ దిగువ పనులకు లంప్‌సమ్ ఫారములో సీల్డు టెండరు 1, 2 మరియు 3 : తరగతుల, రిజిస్టర్డు కంట్రాక్టర్ల మండి, పేర్కొనిన ఫారముల నుండి దిగువ సంతకము దారుచే ది. 25—11—72 సా. 3—30 గం.వరకు తీసుకొని అదేరోజు సా. 4—0 గం.లకు తెరువబడును.

వరుస నం.	పని పేరు	టెండరు షెడ్యూలు ఖరీదు మరియు సేల్ సర్టిఫికేట్	టెండరు షెడ్యూలు అమ్మే తేదీ మరియు సమయము	టెండరు తెరువబడు తేదీ మరియు సమయము
(1)	(2)	(3)	(4)	(5)
1	గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకాలోని నల్లమడ డ్రైనుపై డ్రైవర్సన్ కి.మీ. 7.40 నుండి కి.మీ 8.60 (మై 4 4+550 నుండి మై 5 2) వరకు అభివృద్ధి పరచుట.	5,000	5 మామములు	15—45
2	గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకాలోని కొమ్మమూరు కాలువ ఎగువ భాగమున నున్న నల్లమడ డ్రైను కి.మీ 0.0 నుండికి.మీ 2.80 (మై 0/0 నుండి మై 1,6) వరకు అభివృద్ధి పరచుట.	10,000	6 మామములు	15—45
3	గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకాలోని నల్లమడ డ్రైనుపై డ్రైవర్సను బెల్ట్ కి.మీ 3.40 నుండి కి.మీ. 3.80 (మై 2/1 నుండి 2/3) వరకు పోల్చును తీసివేయుట	7,500	6 మామములు	15—45
4	—డిటో— కి.మీ. 3.80 నుండి 4.30 (మై 2/3 నుండి మై 2/5+360) వరకు పోల్చును తీసివేయుట.	5,000	5 మామములు	15—45
5	గుంటూరుజిల్లా, బాపట్ల తాలూకాలోని నల్లమడ డ్రైను & డ్రైవర్సన్‌లో కి.మీ. 18.10 నుండి కి.మీ 19.70 వరకు (మై 11 2 నుండి 12/2) రఫ్ స్టోన్ తో రాతి కట్టడము ((గ్రౌన్స్) కట్టుట.	2,500	4 మామములు	15—45
6	—డిటో—కి.మీ 14.90 నుండి కి.మీ. 16.50 (మై 9/2 నుండి 10/2) వరకు రఫ్‌స్టోనుతో రాతి కట్టడము ((గ్రౌన్స్) కట్టుట.	3,150	4 మామములు	15—45
7.	—డిటో—కి.మీ. 13.30నుండి14.90 కి.మీ (మై 8/2 నుండి 9/2 మై) వరకు రఫ్‌స్టోనుతో రాతికట్టడము ((గ్రౌన్స్) కట్టుట.	2,500	4 మామములు	15—45
8.	గుంటూరుజిల్లా, బాపట్ల తాలూకాలోని నల్లమడ డ్రైనుపై డ్రైవర్సను కి.మీ 6.0 నుండి కి.మీ 7.40 (మై 3/6 నుండి మై 4/4 + 550) వరకు పోల్చును తీసివేయుట మరియు వంకరులు లేకుండా చేయుట.	6,250	5 మామములు	15—45
9.	గుంటూరు జిల్లా, బాపట్ల తాలూకాలోని నల్లమడ డ్రైను హోల్డుకోర్సు కి.మీ 0.0 నుండి కి.మీ 5.20 (మై 0 0 నుండి 3/2 వరకు అభివృద్ధి పరచుట.	2,500	4 మామములు	15—45
10	గుంటూరు జిల్లా, రేపల్లె తాలూకాలోని పట్టణం సౌత్ డ్రైను కి.మీ 0.0 నుండి 10.27(మై 0/0నుండి 6/3+ 330) వరకు అభివృద్ధి పరచుట.	6,150	5 మామములు	15—45
11	గుంటూరుజిల్లా, రేపల్లె తాలూకాలోని పెల్లివాగు డ్రైనును కి.మీ. 0.0 నుండి కి.మీ. 5.70(మై 0/0 నుండి 3/4+ 330) వరకు అభివృద్ధి పరచుట.	2,530	4 మామములు	15—45

(1) టెండరు డాక్యుమెంట్లుకొరకు దరఖాస్తులు యీ కార్యాలయమునకు 15—11—72 తేదివరకు చేరవచ్చును. సదరు తేదితరువాత చేరు దరఖాస్తులను పరిశీలించుట జరుగదు.

(2) టెండరు డాక్యుమెంట్లు సూపరింటెండెంటింగ్ ఇంజనీరు, చీరాల వారి కార్యాలయము నందు 18—11—72 తేదీ నుండి 24—11—72 వరకు పనిచేయు దినములలో ఉదయం 10—30 గం. నుండి సాయింత్రం 5 గం. వరకు అమ్మబడును.

(3) టెండరు షెడ్యూలు ఖరీదు దిగువ హెడ్ క్రింద సబ్ ట్రెజరీలో చెల్లించి సదరు చలానా టెండరు షెడ్యూలు కొరకు పెట్టుకొను ధరఖాస్తునకు జతపర్చవలెను.

"Public works III other remittances cost of tender Schedules to the credit of the Executive Engineer, Drainage Division, Chirala for items 1 to 9 and the Executive Engineer Drainage Division, Repalle for item 10 & 11."

టెండరు షెడ్యూలు ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు. టెండరు షెడ్యూలు స్వయముగానగాని, వారి అధికారము పొందిన ఏజంటు ద్వారానగాని పొందవచ్చును. చలానాలు లేకుండా ఇచ్చు దరఖాస్తులు అంగీకరించబడవు.

(4) టెండరు పెట్టదలచినవారు లోగడ తాము చేసిన పనుల సమాచారము, వాటి విలువ, పూర్తిచేసిన కాలము, వర్కింగ్ ఆర్డరులో వారి అదీనములో నున్న మిషనరీ, వారి రిజిస్టర్డు కంట్రాక్టరు అయిన విషయము తెలియపర్చవలెను.

(5) చీఫ్ ఇంజనీరు ప్రాజెక్టు హైదరాబాదు ఆంధ్రప్రదేశ్ వద్ద రూ. 50,000/— డిపాజిట్ చేసిన కంట్రాక్టర్లు మూడు కాలములో మూసిన ధరావతు సొమ్ములో 2/5 వంతు చెల్లించవచ్చును.

(6) టెండర్లు డిపార్టుమెంటువారిచే యివ్వగబడిన విర్ణీత ఫారములోనే యివ్వవలయును. సీలువేసిన కవరుపైన 'టెండరు' పనిపేరు కంట్రాక్టరు చిరునామా వివరముగా వారి ఫారములు ఆ కవరులో పెట్టి సీలువేసి యివ్వవలయును.

(7) టెండరు రేట్లు అనమంజసముగా (మరీ ఎక్కువగానగాని, మరీ తక్కువగానగాని) నున్న యెడల ఆ టెండర్లు అంగీకరించబడవు.

(8) ఎట్టి కారణము తెలియపర్చకుండా, ఏ టెండరునైనను లేక అన్ని టెండర్లనయినను, ఏ దశయందైనను, నిరాకరించుటకు, చీరాల స్పెషల్ డ్రైనేజి సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరు వారికి సంపూర్ణ అధికారము కలదు.

సూపరింటెండింగు ఇంజనీరు
స్పెషల్ డ్రైనేజ సర్కిల్, చీరాల.

ముల్కీ సమస్యపై తక్షణం నిర్ణయం

ప్రధానికి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 1: అన్ని ప్రాంతాల వారికి న్యాయం సమకూరుస్తూ రాష్ట్ర సమగ్రతను కాపాడే విధంగా ముల్కీ వివాదానికి తక్షణం పరిష్కారం సాధించాలని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సోషలిస్టు కార్యాచరణ సంఘం విజ్ఞప్తి చేసింది.

ప్రదేశ్ సోషలిస్టు కార్యాచరణ సంఘం కన్వీనర్, శాసన సభ్యుడు శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి ప్రధాన మంత్రికి ఈ సందర్భంలో ఒక టెలిగ్రాం పంపారు. "ఈవిషయంలో ఎంత మాత్రం జాప్యం చేసినా, మీ నాయకత్వం క్రింద కాంగ్రెసు చేపట్టిన సాంఘిక, ఆర్థిక సంస్కరణలను అడ్డగించడం సహా అన్ని రకాల దుష్పరిణామాలు పాల్పడిన స్వప్రయోజనపరులకు అవకాశం ఇచ్చినట్లు అవుతుంది. కేంద్రం తక్షణం చర్య తీసుకుంటేనే పరిస్థితిని అధ్యాప్తం కాకుండా కాపాడే వీలు ఉంటుంది." అని ఆ టెలిగ్రామ్‌లో ఆయన పేర్కొన్నారు.

సరిహద్దు గుర్తింపుపట్ల పాకిస్తాన్ జాప్యం

న్యూఢిల్లీ, నవంబరు 1 : జమ్మూ—కాశ్మీర్‌లో అదీన రేఖ గుర్తింపు వ్యవహారం త్వరలో పూర్తి కావించాలని పాకిస్తాన్‌కు ఉన్నట్టు గోచరించడం లేదు.

జనరల్ మానెక్‌షా మొన్న పంపిన లేఖకు పాక్ సైనిక ప్రధానాధికారి జనరల్ టిక్కా ఖాన్ పంపిన సమాధానంవల్ల పై విషయం అవగతమవుతున్నది.

సమాధానం నిన్న రాత్రి ప్రొద్దుపోయిన తరువాత చేరింది. తగిన చర్య కోసం నేడు దానిని పరిశీలిస్తారని అధికార వర్గాల వారు పేర్కొంటున్నారు.

సమాధానంలోని వివరాలు తెలియరాలేదు. ఉభయ దేశాల అధికారులు మార్పు పై సంతకాలు చేసిన తరువాత అక్టోబరు 22 వ తేదీన తాము ప్రస్తావించిన సమస్య విషయం పాకిస్తాన్ గట్టి పట్టుదలతో ఉన్నట్లు పాక్ రేడియో ప్రసారాన్నుసరించి తెలుస్తున్నది.

"కొండ నుంచి కడలిదాక"

సంగీత రూపకానికి జపాన్ బ్రాడ్‌కాస్టింగ్ సంస్థ బహుమతి

విజయవాడ, నవంబరు 1 : ఆకాశవాణి విజయవాడకేంద్రం డైరెక్టరు శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు నిర్వహించిన "కొండనుంచి కడలిదాకా— గోదావరినది" సంగీత రూపకం జపాన్ బ్రాడ్‌కాస్టింగ్ సంస్థ ప్రత్యేక పురస్కారానికి ఎన్నిక చేయబడింది.

కుటుంబ నియంత్రణ కార్యక్రమ సఫలతకు ప్రజల సహకారం

కేంద్ర కుటుంబనియంత్రణ సలహా మండలి సమావేశంలో గవర్నర్ దేశాయ్ సూచన

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, నవంబరు 1: ప్రభుత్వం ప్రజల మద్దతు, సహకారం పొందగలిగితే కుటుంబనియంత్రణ ఉద్యమం విజయవంతం కాగలదని గవర్నరు శ్రీ ఖండూభాయ్‌దేశాయ్ నేడు ఇక్కడ జూబిలీహాలులో కేంద్ర కుటుంబనియంత్రణ మండలి 8వ సమావేశానికి ప్రారంభోత్సవము జరుపుతూ అన్నారు.

ఈ ప్రణాళికాకాలంలో కొదవను భర్తీ చేసేందుకు ఈ సంవత్సరం, వచ్చే సంవత్సరం కుటుంబ నియంత్రణ కార్యక్రమానికి భారీ లక్ష్యాన్ని నిర్ణయించడం జరిగిందని కేంద్ర ఆరోగ్యం, కుటుంబనియంత్రణ శాఖ సహాయమంత్రి ప్రొఫెసర్ డి. పి. చట్టోపాధ్యాయసమావేశానికి అధ్యక్షత వహిస్తూ చెప్పారు.

సమావేశానికి రాష్ట్రం నలుమూలలనుంచి సుమారు 200 మంది ప్రతినిధులు హాజరయ్యారు. వివిధ రాష్ట్రాల ఆరోగ్య శాఖల మంత్రులు కూడా సమావేశంలో పాల్గొంటున్నారు.

గవర్నరు తమ ప్రసంగం కొనసాగిస్తూ కుటుంబనియంత్రణ కార్యక్రమానికి సమాజం ఆమోదం లభించేట్లు చేయాలనీ, ఈ సందర్భములో స్వచ్ఛంద సంస్థలు ముఖ్యమైన పాత్ర నిర్వహించవలసి ఉంటుందనీ, ప్రత్యేకించి గ్రామీణులకు విషయ పరిజ్ఞానం కలిగించాలనీ అన్నారు.

నిపుణులు ఏ పద్ధతులను రూపొందించినప్పటికీ దేశానికంతటికీ అవి ఆర్థికంగా వెనులబాటు అయినవి కానాలనీ, లోటుపాటులను నివారించుకునేందుకు సకాలంలో చర్యలు తీసుకోవడానికి కార్యక్రమ ఫలితాలను నిరంతరము సమీక్షించుకొనడం అవసరమనీ ఆయన హెచ్చరిక చేశారు.

ప్రొఫెసర్ చట్టోపాధ్యాయ అధ్యక్షోపన్యాసం గావిస్తూ నూతనంగా కనుగొన్న విషయాలు ప్రాతిపదికగా జరిగే ప్రయోగాలను ప్రోత్సహించాలన్న గ్రహింపు వచ్చిందనీ అన్నారు.

25 ప్రయోగాత్మక కుటుంబ నియంత్రణ శిబిరాలను మంజూరు చేయడం జరిగిందని చెబుతూ, గుజరాత్‌లో రాష్ట్ర వ్యాప్తమైన శిబిరాన్ని గూర్చి ఆయన ప్రస్తావించారు గత డిశంబరు మాసంలో భారత—పాకిస్తాను దేశాల మధ్య యుద్ధం జరిగినప్పటికీ గుజరాత్‌లో 2.23 లక్షల వేసక్టమీలు జరిగాయన్నారు. 1971—72 సంవత్సరంలో దేశం మొత్తంమీద సుమారు 22 లక్షల స్టెరిలైజేషనులు జరుగగా, ఒక్క గుజరాత్‌లో పిడువన్నర లక్షల స్టెరిలైజేషనులు జరిగినవని ఆయన వివరించారు.

"వచ్చే రెండు సంవత్సరాలలో మనం ఒకకోటి స్టెర్లైజేషన్‌లు చేయించాలి. 50 లక్షల లూపులు అమర్చాలి. కోటిమంది గర్భ నిరోధక సాధనాలను ఉపయోగించేట్లు చూడాలి. ఈ లక్ష్యాన్ని సాధించేందుకు ఈ ఏడాది 50 లక్షల స్టెర్లైజేషన్లు జరిగేటట్లు చూడాలి. లూపులు అమర్చడంలోనూ, గర్భ నిరోధక సాధనాలను వాడకంలోకి తెచ్చే కార్యక్రమంలోనూ ప్రగతి సాధించాలి" అని కేంద్ర మంత్రి వివరించారు.

రక్షణ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి

కొచ్చిన్, నవంబరు 1 : అన్నివిధాలైన ఆయుధ సామగ్రి సహా, భారత్ తన రక్షణ పరికరాల అవసరాలన్నిటినీ సమకూర్చుకొనగల స్థితిలో ఉన్నదనీ,

ముల్కీసమస్య పరిష్కారానికి ఢిల్లీలో ఆంధ్ర-తెలంగాణా మంత్రులచర్చలు

శ్రీమతిగాంధి, చవాన్ లతో కూడా సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, నవంబరు 1: ప్రస్తుతం ఇక్కడ వున్న ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల మంత్రులు ముల్కీ సమస్యపై ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని కనుగొనేందుకు చిత్తశుద్ధితో చర్చలు ప్రారంభించారు.

మొన్న కేంద్రమంత్రి వర్గానికి చెందిన రాజకీయ వ్యవహారాల సంఘం ఈ సమస్యపై సుదీర్ఘంగా చర్చలు జరిపిన అనంతరం ఆంధ్ర, తెలంగాణా నాయకులు ఇంకా చర్చలు కొనసాగించి సామరస్యపూర్వకమైన పరిష్కారానికి రావాలని ఆదేశించింది.

ఈఆదేశాన్ని పురస్కరించుకుని ఆంధ్రకు చెందిన ముగ్గురు మంత్రులు, తెలంగాణాకు చెందిన ముగ్గురు మంత్రులు తెలంగాణా ప్రాంతీయ సంఘం అధ్యక్షుడు శ్రీ రాజమల్లు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షతన సమావేశమై నిన్న మధ్యాహ్నం గంటసేపు చర్చలు జరిపారు. తర్వాత వారు శ్రీ వై. బి. చవాన్‌ను కలుసుకున్నారు. వారి కృషిలో తాము తాయిలక్కులా మారి పడగలనని శ్రీ చవాన్ వారికి చెప్పినట్టు తెలుస్తున్నది.

తర్వాత ఈనాయకులు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకుని ఆమోదయోగ్యమైన పరిష్కారానికి రావడానికి తాము తాయిలక్కులా కృషి చేయగలమని ఆమెకుహామీ ఇచ్చారు. రెండవ పర్యాయం చర్చలు మళ్లీ ప్రారంభమయ్యాయి. నిన్న అర్ధరాత్రివరకు ఇవి కొనసాగాయి.

ఈ చర్చలలో ఉభయ పక్షాల నైపుణ్యశ్రీయుతులు బి. వి. సుబ్బారెడ్డి, కాసాని వెంకటరత్నం, పి. జనారెడ్డి, మూర్తిరాజా(ఆంధ్ర) అంజయ్య, రాజారాం, పాయగీపాలారి,(తెలంగాణా)లు పాల్గొన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీపి. వి. నరసింహారావు ఈ చర్చలలో పాల్గొనలేదు. అయితే ఈ మంత్రులు ప్రధానిని కలుసుకోనేముందు శ్రీ నరసింహారావు ఆమెతో సమావేశం జరిపారు.

సమావేశానంతరం ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ సమగ్ర పరిధిలో ముల్కీ సమస్యకు పరిష్కారాన్ని కనుగొనేందుకు ఆంధ్ర, తెలంగాణా మంత్రులు తాయిలక్కులా కృషి చేస్తున్నారని చెప్పారు.

నిన్నటి, నేటి సమావేశాల్లో అంగీకారానికి రాజాలని అంశాలు ఏవైనా ఉంటే, వాటిని గురించి అంతా ముఖ్యమంత్రిలోను, కేంద్ర నాయకులతోను చర్చలు జరుపుతారని ఆయన అన్నారు.

నిన్న సమావేశంలో ఆంధ్ర తరపున మాట్లాడిన శ్రీ పి. జనారెడ్డి, తెలంగాణా తరపున మాట్లాడిన శ్రీ రాజారాం తమ అభిప్రాయాలను పునరుద్ఘాటించారు. ముల్కీ నిబంధనల అమలుకు ఒక కాలపరిమితి విధించాలని శ్రీ జనారెడ్డి కోరుతున్నారు. సబార్డినేట్ సర్వీసులకు మాత్రమే వర్తించే విధంగా ముల్కీ నిబంధనలు సవరించాలని, 1974 మార్చి వాటికి వాటిని రద్దుచేయాలని ఆయన కోరుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అయిన హైదరాబాద్‌లో విద్య, తదితర రంగాలలో ఆంధ్రులకు సమానావకాశాలు ఉండాలని కూడా ఆయన కోరుతున్నారు.

అఖిలభారత సర్వీసులు మినహాయించి ఉన్నత పదవులు, సబార్డినేట్ పదవులన్నింటికి ముల్కీ నిబంధనలు వర్తింప చేయాలని శ్రీ రాజారాం వాంఛిస్తున్నారు. ముల్కీ నిబంధనలు అమలు జరిపినా రాష్ట్ర రాజధానిలో ఏ రంగంలోను కూడా ఆంధ్రుల పట్ల వివక్ష చూపటం జరగబోదని ఆయన హామీ ఇచ్చారు.

ఢిల్లీ రావలసిందిగా రాష్ట్ర ఎం.పి.లకుపిలుపు

ఇది ఇలాఉండగా ముల్కీ సమస్యపై సంప్రతింపులకు ఢిల్లీ రావలసిందిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్‌లోని పార్లమెంటు సభ్యులందరికీ ముఖ్యమంత్రి టెలిగ్రామలు పంపారు. రాష్ట్ర కాంగ్రెసు ఉపప్రధాన కార్యదర్శి శ్రీ కె. కేశవులు, రాష్ట్ర కాంగ్రెసు శాసన సభా పక్షం కార్యదర్శి శ్రీ ఎం. నారాయణ రెడ్డి నిన్న ఇక్కడకు వచ్చారు. ముల్కీ సమస్యపై తెలంగాణా ప్రాంతీయ కాంగ్రెసు సంఘంచే ఏర్పాటు చేయబడిన ఉపసంఘ సభ్యులైన వీరు నిన్నరాత్రి తమ నివేదికను ముఖ్యమంత్రికి సమర్పించారు. వారు ముల్కీ నిబంధనల సవరణకు వ్యతిరేకతను వ్యక్తం చేసినట్టు తెలుస్తున్నది.

రాష్ట్ర రాజధానిలో పనిచేస్తున్న ఆంధ్ర ఉద్యోగులకు మినహాయింపులు మంజూరుచేయడం ద్వారా ఆంధ్రప్రదేశ్ సమగ్ర పరిధిలోనే ముల్కీ నిబంధనలు అమలు జరపవచ్చునని వారు సూచించారు.

తెలంగాణా ఎన్.జి.వో.ల సంఘం అధ్యక్షుడు శ్రీ కె. రామకృష్ణారెడ్డి, శ్రీ కె. అనంతరెడ్డి (తెలంగాణా ఇంజినీర్ల సంఘం) డాక్టర్ నందనసింగ్ (తెలంగాణా గెజిటెడ్ ఆఫీసర్ల సంఘం) కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ చవాన్‌ను కలుసుకుని ముల్కీ నిబంధనల అమలు జరపాలని కోరారు. ముల్కీ నిబంధనలు సవరణను వారు గట్టిగా వ్యతిరేకించారు.

ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావును కలుసుకున్న కొందరు పార్లమెంటు సభ్యులు ముల్కీ నిబంధనలకు, ఆంధ్రప్రదేశ్ సమగ్రతకు సంతృప్తిలేదని చెప్పినట్టు తెలుస్తున్నది. అందువల్ల ముల్కీ నిబంధనలపై నిర్ణయం తీసుకునే ముందు ఆంధ్రప్రదేశ్ పక్షాన్ని సమగ్రంగా పరిశీలించి నిర్ణయం చేయగోరనని వారు అన్నారు. రాష్ట్ర రాజధాని అయిన హైదరాబాద్‌లో ఆంధ్రులకు సమానావకాశాలు ఆభించకపోతే, వారు ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని కోరడం తప్ప మార్గాంతరం లేదని వారన్నారు.

200 మంది స్వాతంత్ర్య యోధులకు తామ్రపత్రాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 1: ఆంధ్రప్రదేశ్‌లోని 200 మంది స్వాతంత్ర్యయోధులకు రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ ఇవాళ సాయంకాలం రవీంద్రభారతిలో తామ్రపత్రాలను బహూకరించారు.

నేడు తామ్రపత్రాలను ఈ క్రింద పేర్కొన్న స్వాతంత్ర్యయోధులు అభిందాయి.

కృష్ణా జిల్లా

సర్వశ్రీ సేటిబాబయ్య, మంత్రి రావాని వెంకటరత్నం, శాసనమండలి సభ్యుడు గొట్టిపాటి బ్రహ్మయ్య, కొడాలి ఆంజనేయులు, దుగ్గిరాల బలరామ కృష్ణయ్య, శ్రీమతి దుగ్గిరాల కమలమ్మ, అనంట రామచంద్రరావు, ఈడుపుగంటి లింగయ్య, పల్లభనేని రమణయ్య, వెంపటి రాధాకృష్ణ, కూరెళ్ల భుజంగభూషణరావు, నందూరు వెంకటేశ్వరరావు, తూమాటి యోగానందాచార్యులు, మాదేపల్లి మల్లిఖార్జునుడు, మల్లా నాగయ్య, తంగిరాల వీరరాఘవరావు, శ్రీమతి తంగిరాల సీతారామమ్మ, ఎర్నేని సుబ్రహ్మణ్యం.

గుంటూరు జిల్లా

సర్వశ్రీ ఎన్. జి. రంగా, వావిలాల గోపాలకృష్ణయ్య, ఎన్. వి. ఎల్. నరసింహారావు, కల్లూరి చంద్రమౌళి, కొమాండూరి సంపత్ కుమార్, డాక్టర్ ఎ. ఎస్. చలపతిరావు, చామర్తి సూర్యనారాయణ, బొడ్డుపల్లి సోమయాజులు నజీరుసాహెబ్, శరణు రామస్వామిచౌదరి, బి. సాహెబ్. రామచంద్రరావు, శ్రీమతి ఎల్లాప్రగడ ఇందుమతి, పుచ్చా వెంకటలక్ష్మీ నరసింహం, అన్నాప్రగడ కామేశ్వరరావు, వెలిచోలు సీతారామయ్య శిష్ట్లా వెంకట కృష్ణయ్య, చింతమనేని భావయ్య చౌదరి, పులుపుల వెంకట శివయ్య, కలంగి వెంకటరత్నం.

ఒంగోలు జిల్లా

సర్వశ్రీ కనుపర్తి వెంకట నారాయణరావు, సాని రఘుపతిరాజు, పల్లపోతు శ్రీనివాసరావు, నలగల బెంజమిన్, ఎర్రంపూడి రామలింగయ్య నంకా సుబ్రహ్మణ్యం, బోర్కిరెడ్డి, చిప్పల నల్లి కోటేశ్వరరావు, వీరల రాఘవయ్య, గిరిరాజు సత్యనారాయణ, ఏదుల బలరామిరెడ్డి, గుండ్లపల్లి ఆదినారాయణ, పెద్దిబొట్ల వెంకటరమణ, అన్నం సోమేశ్వరరావు, టి. స్వామి శివశంకరశాస్త్రి, గుదంటి శేషయ్య, పంచల పరుపు ప్రసాదరావు, రావినూతల వెంకటేశ్వర్లు.

కర్నూలు జిల్లా

సర్వశ్రీ ఎన్. శంకరరెడ్డి, కొల్లి సుబ్బయ్య పి. లక్ష్మీరెడ్డి, జి. హబ్బీబిరావు, సాంబురం నరసింహారెడ్డి, ఎం. కొండారెడ్డి, షంషీర్ బేగ్ (ఎం. ఎల్. సి) వై. రామచంద్రయ్య, బుట్టుల నారాయణ, వి. అర్జునరావు, పి. నారాయణ రెడ్డి.

తూర్పుగోదావరి జిల్లా

సర్వశ్రీ క్రొవ్విడి లింగరాజు, చంద్రుపట్ల హనుమంతరావు, పారుపూడిరామమోహనరావు, ఆకుల బుల్లిస్వామి, ఏదూరి సూర్యనారాయణమూర్తి, పారుపూడి సత్యనారాయణ, గూడూరు రంగయ్య, పాలపోతయ్య, గట్టెం సూర్యనారాయణ, రాయపూడి రామకృష్ణారావు, వట్టికూటి సీతారామచౌదరి, కర్రి అప్పారావు, దరిశి సూర్యప్రకాశరావు, మామిడి అప్పారావు, అతళ్ళ లక్ష్మీనరసింహమూర్తి, నల్లిరాజు రామచంద్రరావు, రంభాల తాతయ్య, కస్తూరి వెంకటేశ్వర్లు.

పశ్చిమగోదావరి జిల్లా

సర్వశ్రీ తణికెళ్ళ వెంకటవలపతి, పెద్దాడ రామచంద్రరావు, కె. పి. ఎస్. రాజు, నడింపల్లి తిరుపతిరాజు, భూపతిరాజుబాపిరాజు, తల్లప్రగడ నారాయణమూర్తి, గొట్టుముక్కలరామచంద్రరాజు, టి. నరసింహశర్మ గారపాటి సత్యనారాయణ, ఆత్మకూరిగోవిందాచార్యులు, కనూరి సుబ్బరాజు, కట్టా వెంకన్న, కారుమంచి రామమూర్తి, కమ్ముల సుబ్బయ్య, గోకరాజు సూర్యనారాయణరాజు, మంచాల రత్తయ్య, శ్రీమతి కొటికలపూడి సరస్వతీదేవి, శ్రీమతి సి హెచ్. అమ్మన్నరాజా.

విశాఖజిల్లా

సర్వశ్రీ డి. వి. రామస్వామి, శ్రీమతి డి. జానకీబాయి, వారణాసి సత్యనారాయణ, వెలువర్తి నరసింగరావు, కందాళ సర్వేశ్వర శాస్త్రి, తెప్పేటి విశ్వనాథం, కాపుగంటి సత్యనారాయణ, మంచంభట్ల నరసింహమూర్తి, దూర్వాసుల సాంబమూర్తి.

చిలీలో సాల్వడార్ ప్రభుత్వం రాజీనామా

శాంటియాగో, నవంబరు 1: చిలీలో సాల్వడార్ అవెండి ప్రభుత్వం నిన్న రాజీనామా చేసినట్లు అధికారికంగా ప్రకటించారు.

కొత్త మంత్రివర్గ స్థాపనకు దేశాధినేతకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చేందుకు వీలుగా ప్రభుత్వం రాజీనామా చేసిందని ఆర్థికమంత్రిబర్లాండో మిలాస్ చెప్పారు.

ఇంటి కప్పులపై నుంచి ఎలుగెత్తి చాటండి.. మీ ఇంటి గోడలకి వాడండి..

నెరోలాక్ ఇప్పుడు మీ కోసం ఎంతో తీరైన ఇంతకు ముందు ఎన్నడూ లేనంత నాణ్యమైన ఏక్రలిక్ ఎమల్షన్ పెయింట్ తయారుచేస్తున్నారు!

అందం ఉట్టిపడే 30 రంగుల్లో. ఇంకా నలుపూ, తెలుపూ రంగుల్లో. ఇతర ఏక్రలిక్ ఎమల్షన్ పెయింట్లలోని లక్షణాలేగాక యింకా ఎన్నో విశేషాలు గలవి!

* చిక్కగా, వెన్నలవలె మెత్తగా ఉంటుంది. వాడకంలో ఎంతో పొదుపు.
* ఎక్కువ జాగాకి పేయటానికి సరిపోతుంది. ఒక్క 1 లీటరు డబ్బా 18-21 చ. మీటర్ల జాగాకి పేయటానికి సరిపోతుంది.

* వేడి, ఆవిరికో యిది పాడైపోదు. వంటింటికీ, స్నానాల గదికీ వాడటానికి యిది ఎంతో వీలు.
* ఆరి గాలుండా ఉతికాయలేనంత మన్నికైన ఫినిష్. అద్వితీయమైనది.

కాని కేవలం మా మాటలనే నమ్మనక్కర్లేదు. మీ ఆంతర పొరుగు మీ గోడలపై వాడండి. మీ చుట్టూ గుడ్‌లాస్ ఏక్రలిక్ ఎమల్షన్ యొక్క రంగులతో నిండిన ఆనందాన్ని అనుభవియ్యండి! మీకు యింటి కప్పులపై యిది ఎలుగెత్తి చాటాలని అనిపిస్తుంది.

నెరోలాక్ వాడండి—ఆనందాన్ని పొందండి

గుడ్‌లాస్ నెరోలాక్ పెయింట్స్ లిమిటెడ్

ULKA-BM-24

'శాస్త్రిగారి కథ'లో రాజబాబు, జయకుమారి.

చలనచిత్ర వార్తలు:

మరపురాని తల్లి

నాట్యశ్రీ నమర్చిన్నన్న రవిరాజ ప్రొడక్షన్సవారి "మరపురాని తల్లి" చిత్రంలో హీరో కృష్ణ కథానాయకురాలు వాణిశ్రీని తమాషాగా విడిపిస్తూ, ఉడికించడాన్ని ప్రయత్నిస్తూ, ఈ భావాలను పాట రూపంలో ఇలా వెలిబుచ్చాడు :

"సందంటి మాటున్నారమ్మలారా
నో యమ్మలారా! అది
తెలియిస్తే మీ సోట పంచదార

పట్టిన్నెన్న కథ, కరుణామయి దృశ్యాలతో కూడిన ఈ చిత్రంలో చెట్టిడి రోజా: ధర్మన్న వాణిశ్రీ నటన శ్లాఘనీయము. వాణిశ్రీ ద్విపాత్రాభినయం ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణ.

యువ దర్శకుడు ఏ. యస్. ప్రకాశరావు దర్శకత్వంలో శేకర జయభారం నిర్మిస్తున్న ఈ చిత్రంలో కృష్ణ, వాణిశ్రీ, అక్కినేని, బాలాజీ, నుమ్మడి, శాంతకుమారి, పండరీబాయి, అల్లు రామలింగయ్య, మిక్కిలినేని, కె. వి. చలం, రమాప్రభ, జ్యోతిలక్ష్మి, జాన్సీ, నూర్జహాన్, మాస్టర్ రవి, మాస్టర్ ఆదివారాతుబరావు, బేబి శ్రీదేవి, బేబిరాణి, బేబి దేవి నటించారు. మాటలు : గొల్లపూడి., సంగీతం : మహాదేవన్, ఛాయ : లక్ష్మణ్‌గోరే, ఎడిటింగ్ : వీరప్ప కళ : రాజేంద్రకుమార్.

ఆంధ్ర, సీడెడ్‌లో విజయా కంబైన్స్ ద్వారా నైజాములో తారకరామా పిక్చర్స్ ద్వారా మైసూర్‌లో నరేష్ పిక్చర్స్ ద్వారా ఈ చిత్రం విడుదలవుతుంది. —శ్రీనివాస

చిత్ర సమీక్ష:

'మాయింటి వెలుగు'

శ్రీ తపేశ్వరీ మూవీస్ వారి చిత్రం అయింది. సైదిమల్లి నిర్మించిన లూ చిత్రానికి విజయ్ దర్శకుడు. నవంబరు 1వ తేదీన విడుదల.

ఒకేరక్తం పంచుకుని పుట్టిన కవల పిల్లలిద్దరిలో ఒకడు కైలుదోపిడి చేసిన గజదొంగ పాలవుతాడు. మరొకడు తండ్రిలేని బిడ్డగా తల్లివద్ద పెరిగి పెద్దవాడవుతాడు. విధిదంచితులైన అన్నదమ్ములు అనేక కష్టనష్టాలకు గురిగావడం, చివరికి అదే గజదొంగ యింట కలతడమే 'మాయింటివెలుగు' చిత్రకథ

బిగువైన కథను విసుగు జనించకుండా కన్నూజ చెయ్యకుండా, 16 రీళ్లలో చిత్రాన్ని నడిపించిన దర్శకుడు విజయ్ యీ చిత్ర విజయానికి ముఖ్య కారకుడవుతాడు,

కృష్ణ, ద్విపాత్రాభినయం చక్కగావుంది. రెండు పాత్రలకు గల వైవిధ్యాన్ని బహు చక్కగా చూపెట్టారు. అతిగా ఎక్కడా నటించలేదు. మానసిక క్షోభతో కుమిలిపోయే ఘట్టాలలో గట్టివాడు అనిపించుకుంటారు. కథానాయికగా చంద్రకళ తూచినట్టు సరిపోయింది. మరొక పాత్రను చెల్లిరఅడ్డి పోషించింది. చెట్టిలో భూమికను నిర్వహించిన అంజలిదేవి యీ చిత్రం నెలగొండడానికి ఎంతో సాయపడింది. సహాయపాత్రలను సత్యనారాయణ, త్యాగరాజ సాక్షిరంగారావు, భాగయ్య, పెరుమాళ్ళ, సి. హెచ్. కృష్ణమూర్తి, జగ్గారావు, బాలకృష్ణ పాలం పోషించారు. ఈ చిత్రానికి సత్యం సంగీతాన్ని ప్రకాశ్ రాయను నిర్వహించారు మాటలను పిశెట్టి వ్రాశారు.

కామెడీ లేకుండా ఒక కథను అంతా హుషారుగా నడిపించిన దర్శకుడ్ని అభినందించాలి. మంచి చిత్రాలుకావాలిఅని కోరే ప్రేక్షకులకు మాయింటివెలుగు పరిపూర్ణతృప్తి నిస్తుంది.

—శ్రీనివాస్

'మాయింటి వెలుగు'లో కృష్ణ, అంజలీదేవి.



బొగ్గు గనుల వద్ద భారీవిద్యుత్ కేంద్రాలు

బెంగుళూరు, నవంబరు 1 : దేశంలోని ప్రతి బొగ్గు గని వద్ద రెండు వేలమండి మూడువేల మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయగల పెద్ద స్థాయిక్షేత్రాలను నెలకొల్పే విషయం యోచిస్తున్నారు.

వీటినుండి యితర రాష్ట్రాలకు విద్యుత్ సరఫరా చేయడం శ్రేయంగా కేంద్రమంత్రి డా. కె. ఎల్. రావు పేర్కొన్నారు. ఈ విధంగా విద్యుత్ సప్లయి చేయడం చవ్వ నియాంశం కావచ్చు. అయితే యిందువల్ల రైల్వేల ద్వారా బొగ్గు రవాణాను తగ్గించవచ్చునన్నా ప్రస్తుతం 2000 ల కోట్ల నుండి 2500 కోట్ల టన్నుల మేరకు ప్రస్తుతం బొగ్గు రవాణా జరుగుతున్నదన్నారు. అయితదవ పంచవర్ష ప్రణాళికా కాలంలోయిది రెట్టింపు అవుతుంది. ఇది రైల్వేలకు బృహత్తర సమస్యగా తయారవుతుంది. అణు విద్యుత్ సమస్య పై నిర్దిష్టమైన విధానాన్ని రూపొందించారన్నారు. దీని ప్రకారం యిదుగు పొరుగు రాష్ట్రాలు అణు విద్యుత్‌ను పంచుకుంటాయి. తారాపూర్‌లో ఉత్పత్తిఅయిన అణు విద్యుత్‌ను మహారాష్ట్ర గుజరాత్‌లు సరిసమానంగా పంచుకుంటాయి.

అణు విద్యుత్ ఉత్పత్తి విషయంలోఖర్చు చెప్పుకోతగినంత తగ్గింది.

దక్షిణభారతంలో థర్మల్ విద్యుత్, అణు విద్యుత్ కేంద్రాలను ఎక్కువగా నెలకొల్పుకోవలసి ఉందన్నారు.

ఎచ్చే మార్చి నాటికియంత్ర పరికరాలు వస్తే ఆంధ్రప్రదేశ్‌లోని కొత్తగూడెంవద్ద రెండు పెద్ద విద్యుత్ ఉత్పాదక కేంద్రాలు పని ప్రారంభిస్తాయని కేంద్ర మంత్రి డా: కె. ఎల్. రావు చెప్పారు. అప్పుడుఆంధ్రప్రదేశ్ మైసూరు విద్యుత్ సప్లయి చేయగలుగుతుంది.

దక్షిణ మండలం విద్యుత్ విషయం సమీక్షకు కేంద్ర మంత్రి డా:కె. ఎల్. రావు అధ్యక్షత వహించారు.

వ్యవసాయ కమతాలపై పన్ను

— రాజ్ సంఘం సిఫారసు

న్యూఢిల్లీ, నవంబరు 1 : వ్యవసాయ కమతాలపై రాష్ట్రాలు పన్ను వేయాలని వ్యవసాయసంపదలు, రాబడులపన్ను విషయమై ఏర్పాటయిన రాజ్ సంఘం వారు సిఫారసు చేశారు. ఈ పన్నుల వల్ల సాలుకు 200 కోట్ల రూపాయల రాబడి వస్తుందని అంచనా.

సంఘం నివేదికను కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవాన్‌కు సమర్పించారు.

కమతాల పరిమితికి పైన పైరుల పద్ధతి పైన ఆధారపడి పన్ను ఉంటుందని సంఘ అధ్యక్షుడు డా: కె. ఎన్. రాజ్ చెప్పారు.

వ్యవసాయేతర రాబడులపై పన్ను రేటు నిర్ణయించడానికి వ్యవసాయ, వ్యవసాయేతర రాబడులు పాక్షికంగా కలుపాలని సంఘంవారు సిఫారసు చేశారు.

వ్యవసాయేతర రాబడిపై పన్ను రేటు నిర్ణయించడానికి ఏ వనరుల ద్వారా వచ్చినాసరే వాటా సగటు లెక్క తీస్తారు.

వ్యవసాయ, వ్యవసాయేతర రాబడుల సమైక్యం చేసి ఒకేసారి పన్ను విధించే సంకల్పాన్ని సంఘం త్రోసిపుచ్చింది.

ఈ సిఫారసులవల్ల రాజ్యాంగం సవరించవలసినవని లేదు. రాబడుల కలుపడం వల్ల వ్యవసాయ ఆదాయం పై పన్ను వసూలు చేసే రాష్ట్ర ప్రభుత్వం హక్కుకు భంగం కలుగదని లా కమీషనుకు పేర్కొన్నది.

వ్యవసాయ, వ్యవసాయేతర రాబడులు రెండు గలవారికి పన్ను రేటును నిర్ణయించడమే సంఘం సంకల్పించింది. వారి పన్ను పెరుగుతుంది.

రాష్ట్రాలతో జరిపిన చర్చల వల్ల వారు తమ సిఫారసులు ఆమోదించగలరని భావిస్తున్నట్లు డా: రాజ్ పేర్కొన్నారు.

వ్యవసాయ కమతాల పన్నుకు సంబంధించి కమతం పరిమితి పెరిగిన కొద్ది భూమి పంటయిచ్చే శక్తిని పరిగణనలోకి తీసుకుంటే పన్ను రేటు ఎక్కువగా ఉంటుందన్నారు.

Sovereign Beer

goes great with music, talk, evenings, holidays, picnics..., and everything else!



There's nothing so satisfying and so fortifying as Sovereign Beer. For that top-of-the world feeling insist on ice-cold Sovereign Beer. The taste you never get tired of.

Manufactured by BANGALORE BREWERIES PRIVATE LIMITED Bangalore.

A Quality Product from THE HOUSE OF KHODAYS ESTD. 1894

FOCUS. BBP. 458

గంటల పంచాంగం

శ్రీవరిధాని సం. అత్యయుజ బ. ద్వాదశి 1972 సం. నవంబరు 2 గురువారం సు. ద్వాదశి రా. 12-41, ఉ. సా. రా. 10-45, శేష వర్జ్యం తె. 6-21 కు.

బ. త్రయోదశి నవంబరు 3శుక్రవారం సు. త్రయోదశి రా. 2-27, పగ రా. 1-01, వర్జ్యం ఉ. 7-57 నుం 9-42 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఒక లేఖని యెవరెంచిన
నరుకు యత్నియము తమ మనంబులయందు దా
పొరులకు నది సేయకునికి
నరాయణము నరమ ధర్మవచనములెల్లన్
(మహాభారతము)

శ్రీ వరిధాని సం. అత్యయుజ బ. ద్వాదశి గురువారం

అహమ్మదాబాదు ఉపఎన్నిక

ఇటీవలే మైసూరులో ఒక రాష్ట్ర శాసన సభ ఉపఎన్నికలో కొత్త కాంగ్రెసు ఓడిపోయింది కాని అదే ప్రాంతంలో పార్లమెంటు సీటు గెలిచింది. ప్రతి ఉప ఎన్నికా రాజకీయాలో ధోరణులని తెలుపుతుందనే సిద్ధాంతం ఉంది. ఢిల్లీలో జనసంఘం స్థానిక ఎన్నికలలో మాత్రం గెలిచి మన్నుడు జాతీయ విధానాలలో ప్రజల విశ్వాసం కొత్త కాంగ్రెసుకే సమర్పిత మయినదని వ్యాఖ్యాతలు కొందరు అన్నారు. మైసూరులో ఇదేరకం ధోరణి వోటర్లు పరిశీలించారనుకుంటే మా తం అందరికీ మంచిదే.

అహమ్మదాబాదు పార్లమెంటు ఉప ఎన్నిక ఫలితం ప్రకారం గుజరాతులో వోటర్లు జాతీయ విధానాలపట్ల అసంతృప్తి ప్రదర్శిస్తున్నారని ఊహించవలసి వస్తుంది. ఈ ఊహాగానాలు ఎలాగ ఉన్నా ఈ ఉపఎన్నిక వివరాలు కొన్ని గమనించతగ్గవి. జూలైనెలలో సుప్రసిద్ధ కార్మికనాయకుడు ఇందూలాల్ యాగ్నిక్ మరణించినందువల్ల అహమ్మదాబాదు ఉప ఎన్నిక జరుపవలసి వచ్చింది. కొత్త కాంగ్రెసు సభ్య ఇక్కడ జరపడమేకాక అది జరిగిన చోటుకి 'ఇందు చాచానగర్' అనే పేరు కూడా పెట్టారు. ఇందూలాల్ యాగ్నిక్ వామపక్షాల మద్దతుకల కార్మిక నాయకుడు కనుక అయిఉండవచ్చు. కొత్త కాంగ్రెసు నాయకులు మగోక కార్మిక నాయకుడయిన శ్రీ మనూభాయి పాల్కీవాలాని తమ అభ్యర్థిగా ఎంచుకున్నారు. ఈ విధంగా గుజరాతు రాష్ట్ర కొత్త కాంగ్రెసు నాయకులకి అంతగా రుచించలేదనే వార్తలు వెలువడ్డాయి కాని తమ అభ్యర్థికోసం కొత్త కాంగ్రెసు నాయకులు మంచి ఎన్నిక ప్రచారం నడిపారు. ప్రతిపక్ష పార్టీలు (కుడి కమ్యూనిస్టులని మినహాయించి) శ్రీ పాల్కీవాలాకి వ్యతిరేకంగా మాజీ లోక్‌సభ సభాపతి శ్రీ మవలంకర్ కుమారుడు శ్రీ పురుషోత్తమ్ మవలంకర్‌ని నిలబెట్టారు. శ్రీ మవలంకర్ వృత్తిరీత్యా ఉపాధ్యాయులు. వీరి ఎన్నిక ప్రచారాన్ని నిర్వహించిన వారు అట్టహాసం తగ్గించి తమ ప్రచారాన్ని కొన్ని అంశాలకే పరిమితం చేశారని వినికిడి. ఏమయితేనేమి చివరికి శ్రీ మవలంకర్ గెలిచారు. ఆయనకి ఆయనకి ఒక లక్షా పన్నెండువేల చిల్లర వోట్లు పడితే శ్రీ పాల్కీవాలాకి ఎనభయిఆరువేల చిల్లర వచ్చాయి. మిగిలిన ముగ్గురు అభ్యర్థులకి డిపాజిట్లు దక్కలేదు. శ్రీ మవలంకర్ చెప్పుకోదగ్గ మెజారిటీతో గెలిచారనటంలో సందేహం లేదు. దేశంలో ఆర్థిక పరిస్థితి వెడిపోతూ ఉండటం చేత తమ అసంతృప్తి చూపేందుకు వోటర్లు పరిపక్షం అభ్యర్థికి గెలిపించారన్న వాదాన్ని ఖండించటమూ కష్టమే. కాని, ఇంతకిముందే అన్నట్లు ఉప ఎన్నికలు అన్నీ ఒకేరకం వ్యాఖ్యానాన్ని బలపరచవు. తమ ఓటరిని గుర్తించి కొత్త కాంగ్రెసు నాయకులు దేశాభివృద్ధికోసం మరింత కృషిచేస్తే మా తం అందరికీ మంచిదే.

దినఫలం

2-11-1972 గురువారం,

శ్రీ సం. 1894 కార్తీక మాసం 11

మాతవ్య వ్యవహారాలకి

నవంబరు 2 గురువారం తిథి మంచిదికాదు. నక్షత్రం మంచిది. 3 శుక్రవారం మంచిది.

ప్రయాణాలకు

మంచిది 2 గురువారం తిథి మంచిదికాదు. నక్షత్రం సామాన్యం (మాతంగయోగం మంచిది) 3 శుక్రవారం తిథి మంచిది. నక్షత్రం మంచిది. (అమృతయోగం మంచిది.)

(నర్జ ముహ, దుర్ముహూర్తమును గమనించవలెను.)

మేషం : రావలసిన డబ్బు సమయానికి అందకపోవడం వలన బుద్ధిబ్రంశం కలుగుతుంది. సాటివారితో వాదప్రతివాదాలు తగవు. పుణ్య కార్యాలు చేస్తారు. అశ్విని నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

వృషభం:— మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహిత కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. కృత్తికానక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

మిథునం:— కొన్ని వ్యవహారాల్లో ఆదరం కంటే ఆడంబరం అధికంగా ఉంటుంది. బంధుమిత్రులను కల్పుకొంటారు. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. ఆర్ద్రానక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం:— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. సజ్జనసాంగత్యం లభిస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది. ఆశ్లేషా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

సింహం:— భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. పుబ్బానక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

కన్య:— ఇదివరకు మీ కార్యక్రమాల్లో యేర్పడిన వికాకులు తొలగిపోతాయి. వ్యాపారంలో మీ ప్రయత్నాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. ఉత్తరా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

తుల :— సహాయం చేస్తామన్నవారు సమయానికి తప్పుకోవచ్చును. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఆరోగ్యం బాగుండదు. స్వాతినక్షత్ర జాతకులు మిగిలిన వారికంటే జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృశ్చికం:— వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి రాగలదు. నూతన విషయాలను తెల్సుకొంటారు. అనూరాధా నక్షత్ర జాతకులు మాత్రం జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం.

ధనుస్సు:— మీకంటే పెద్దవారు కూడా కొన్ని వ్యవహారాల్లో మీ సహకారాన్ని కోరవలసి వస్తుంది. ప్రయాణాలోచనలు చేస్తారు. పుణ్యకార్యాలు చేస్తారు. పూర్వాషాఢానక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

మకరం:— ఈ దినం మీ కార్యక్రమాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. విలాస వస్తువులు కొంటారు. ఉత్తరాషాఢానక్షత్ర జాతకులకు మాత్రం బాగుండదు.

కుంభం:— ఉద్యోగంలో యెవరినీ విశ్వసించకపోవడం మంచిది. ఆదాయం బాగుంటుంది. ధనవ్యయం అధికం. ధనిష్ఠా నక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

మీనం:— వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్పుకొంటారు. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణాలు, వాయిదా పడతాయి. అరోగ్యం బాగుంటుంది. రేవతీనక్షత్ర జాతకులకు మిగిలిన వారికంటే బాగుంటుంది.

మహేష్

ముల్కీ నిబంధనల తీర్పు

ఐ. ఎల్. ఎన్. శాస్త్రి.

అఖండ భారతదేశంలో నివసించే ప్రతి పౌరునికి కొన్ని హక్కులు రక్షణలు రాజ్యాంగంలో కల్పించ బడ్డాయి. శాసనాలు చేసేటప్పుడు చట్టములు అమలుపరిచేటప్పుడు అలాంటి హక్కులకు రక్షణలకు ముప్పు కలగకుండా చూడాలనేవి విధి బాధ్యత శాసన సభలకు కోర్టులకు వున్నాయి. ఒకరి హక్కు యింకొకరి రక్షణకు ప్రాబాంతకంగా వుండకూడదు. వాటిని సమన్వయ పరుస్తూ, అందరికీ ఆమోదంగా వుండేటట్లు, చూడవలసిన కర్తవ్యము ముఖ్యంగా శాసనసభలమీద అటు పార్లమెంటుమీద వున్నది. చట్టములు రూపొందించేటప్పుడు, శాసన సభ్యుల అభిప్రాయాలు నిరుష్టంగా, స్పష్టంగా, వాటిలో ప్రతిబింబించేటట్లు పదములు, వాక్యములు, ప్రయోగించాలి. కోర్టులు, ఆయాచట్టముల అంతర్యాన్ని, వ్యాఖ్యానించేటప్పుడు, శాసన కర్తల ఉద్దేశాలను, స్పష్టంగా ప్రకటించాలి. అయితే, కొన్ని చట్టాల అభిప్రాయాన్ని, న్యాయస్థానాలు, పూర్తిగా వ్యాఖ్యానించలేక పోయాయంటే, ఆ చట్టాల్లో వుపయోగించిన భాష, ఆ భావానికి అనుగుణంగా లేదనే చెప్పాలి. అలాంటప్పుడు, ఆ భాషను, పూర్తిగా సవరించి, శాసనకర్తలు, వారి లక్ష్యాన్ని ప్రతిబింబించేటట్లు, చట్టాలను తీర్చి దిద్దాలి. అనేకసార్లు చట్టాలను సరిదిద్దటం జరిగింది.

విద్యావంతులు తక్కువ

అలాంటప్పుడు యీ ముల్కీ నిబంధనలను క్రమ్తత పరిస్థితులకు అనుగుణంగా, యెందుకు మార్పు చేయకూడదో అర్థంకాదు. ఆరోజుల్లో హైదరాబాద్ సంస్థానంలో విద్యాసౌకర్యాలు యెక్కువగా లేనందువలన, ఆ సంస్థానంలో కొద్దిమంది విద్యావంతులు కూడా, యితర ప్రాంతాల విద్యావంతులతో పోటీ పడలేక వారి రాష్ట్రంలోనే ఉద్యోగాలు సంపాదించుకోలేని అశక్తతతో వుండి పోయారు. ఈ పరిస్థితిని తొలగించటానికిగాను, నివాసయోగ్యతలనుబట్టి, హైదరాబాద్ సంస్థానంలో ఉద్యోగాలు లభిస్తాయని, ముల్కీ నిబంధనలను అమలులోకి తెచ్చారు. ఈ పద్దెనిమిదేళ్లలోనూ దేశంలోనూ, రాష్ట్రంలోనూ, ఎన్నెన్నో, రాజకీయ, సాంఘిక, మార్పులు వచ్చినాయి. అనాటి హైదరాబాద్ సంస్థానం మూడుభాగాలయి, కర్నాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రాంతాలలో లీనమయిపోయింది. అయినా 1956 సంవత్సరం మంచి కూడా, తెలంగాణా ప్రాంతీయులకు ఉద్యోగావకాశాలు కల్పించాలనే సదుద్దేశంతోనే పెద్దలందరు, నివాస సంబంధమైన యోగ్యతలను గుర్తించి, వారికి ఉద్యోగావకాశాలు యిస్తూనే వచ్చారు. అయితేళ్లు అయిన తర్వాత కూడా మళ్లీ పదేళ్ల వరకూ యిలాంటి అవకాశాన్ని యిచ్చారు. వెనకబడిన ప్రాంతాలకు యిటువంటి సదుపాయాలు యివ్వటం, వారిని కూడా యితర ప్రాంతాలతో పరిసమానంగా చూడటం చాలా అవసరం, ముదావహం. ఇంతవరకు బాగానే వుంది. ఈ నెలలో సుప్రీమ్‌కోర్టువారు యిచ్చిన తీర్పు ఫలితము, యేమిటో తెలుసుకుంటే, చట్టము, న్యాయము ధర్మము, శాసనము, వీటి అర్థాలు విడివిడిగా తెలుసుకోగలుగుతాము, సుప్రీమ్‌కోర్టువారు నియమావళిని, చట్టములను వ్యాఖ్యానిస్తూ రాజ్యాంగములో పొందుపరచబడిన నిబంధనల ప్రకారము, ముల్కీ నిబంధనలు, యీనాడు కూడా అమలులోనే వుంటాయని అన్నారు. కాని ముల్కీరూల్సు అన్యాయంగా వున్నాయనే వాదనకు, సమాధానమిస్తూ, ఆ విషయము పార్లమెంటువారు చూడాలసినదే అని స్పష్టంగా చెప్పారు.

రాజ్యాంగం . . .

ముల్కీనిబంధనలు అమలు పరచాలి అనే వాదన యెంత అసమంజసమైనదో, యెంత అన్యాయంలో కూడినదో తెలుసుకుంటే, వాటిని సమర్థించేవారు కూడా పునరాలోచించాలిసిన అవసరము యేర్పడుతుంది. తెలంగాణా ప్రాంతంలో వుద్యోగాలకు ముల్కీలకే హక్కు వుంటుందంటే, హైదరాబాద్ పట్నంకూడా తెలంగాణా ప్రాంతంలోదే కాబట్టి హైదరాబాద్‌లో వుద్యోగాలన్నింటికి కూడా కేవలం, ముల్కీలకే పరిమితమవుతుంది. హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ మొత్తానికి రాజధానినగరం. కాబట్టి, ప్రభుత్వ కార్యాలయాలన్నీ కూడా యీ నగరంలోనే కేంద్రీకృతమయినాయి. ఇరవై జిల్లాల పరిపాలనా విధులన్నీ కూడా యిక్కడినుంచే నిర్వర్తించ బడుతున్నాయి. ఇంత యంత్రాంగానికిగాను, తగిన సిబ్బంది సమకూర్చుకోవాలి. ప్రభుత్వ ఉద్యోగాలు, సెక్రటరీహోదాదాగ రుబ్బంచి, మామూలు, నౌకరీ ఉద్యోగము వరకు, హైదరాబాద్‌లోనే కేంద్రీకృతమయినాయి. అలాంటప్పుడు, యీ ఉద్యోగాలన్నింటికీ కూడా కేవలం తెలంగాణా ప్రాంతీయులకే. అంటే ముల్కీలనే హక్కు వుంటుందనటం సమంజసమా! ఆంధ్ర, రాయలసీమ జిల్లాలలో, విద్యావంతులకు, తమ రాజధాని నగరంలో, పరిపాలనా వ్యవస్థలో యేమాత్రం భాగం పంచుకునే హక్కు లేదనటం, రాజ్యాంగంలో పొందుపరచిన అవకాశముల సమానత, సిద్ధాంతానికి పూర్తిగా విరుద్ధమైనదే కదా! ఒకరి రక్షణలు కాపాడే ఆదుర్దాలో యింకొకరి హక్కులను పూర్తిగా తీసివేయటం, చట్ట రీత్యాగాని, ధర్మకంగాని, నైతికంగాగాని, సబబు కాదు. హైదరాబాద్ పట్నంలో ప్రభుత్వ కార్యాలయంలో వచ్చియున్న ఉద్యోగ అవకాశాలు ఇరవై జిల్లాల, రాజధాని నగరం కాబట్టి, అనే మాట అందరూ గుర్తించుకోవలసినది. ఈ నగర సౌకర్యాన్ని విస్మరించి, ఇరవై జిల్లాల కేంద్ర రాజధాని నగరంలో ప్రస్తుతమున్న ముందు రాబోయే ఉద్యోగావకాశాలను, కేవలం, ఒక ప్రాంతానికే పరిమితం చేయటం, యేదృష్టిలోచూసినా కూడా, హర్షనీయం కాదు. ప్రాంతాలవారిగా, ఉద్యోగాలను పంచితే పోనూ, సామాన్య స్వల్ప ఉద్యోగులకు మాత్రం, నివాసయోగ్యతలను కొన్నాళ్ల, బాటుఅమలులో వుంచుతే అన్ని ప్రాంతాల వారకు న్యాయము చకూర్చినట్టు అవుతుంది. కేంద్ర ప్రభుత్వంవారు, త్వరగా ఒక నిర్ణయము తీసుకుని, ప్రస్తుతము యేర్పడ్డ అవిశ్వాస వాతావరణానికి స్వస్తి చెప్పాలి.

సమర్థనీయం ఎంత ?

1959 సంవత్సరములో ప్రభుత్వోద్యోగములకు సంబంధించిన చట్టము అమలులోకి తెచ్చినప్పుడు 'నివాస యోగ్యతలకు సంబంధించిన నియమావళిని పూర్తిగా రద్దు చేశారు. దానివలన ముల్కీనియమావళి రద్దు అయిపోయింది. అయితే ఆ చట్టములోనే యింకొక క్లాజును పొందపరుస్తూ, తెలంగాణా ప్రాంతము వారికి, ఉద్యోగార్థులకు, నివాసయోగ్యత మొదలగు నియమావళిని అమలు పరచమ్ అని ఉదహరించారు. ఆ క్లాజు ప్రకారమేగా "పెద్దమనుషుల" అంగీకారానికి చట్ట రీత్యా ఆమోదం వచ్చి, నివాస యోగ్యత, నియమమును అయిదేళ్లపాటు తర్వాత మరి పదేళ్ల పాటు పొడగించారు! అయితే సుప్రీమ్ కోర్టు వారు రాష్ట్రంలో ఒక ప్రాంతంలో నివాసయోగ్యత నిబంధన చెల్లదంటూ, ఆ క్లాజును రద్దు చేశారు. ఆ తీర్పులో ఒక రాష్ట్రం ప్రమాణంగా వుండాలి గాని, నివాస సంబంధమైన యోగ్యతలను ఒకే రాష్ట్రంలో, ఒక ప్రాంతంలో ఒక జిల్లాలో, ఒక తాలూకాలో, ఒక గ్రామంలో ప్రవేశ పెట్టకూడదని, స్పష్టంగా పేర్కొన్నారు. అయితే 1972లో సుప్రీమ్ కోర్టువారు యిచ్చిన తీర్పు, ఆ తీర్పుకు అమలుగుణంగా వుందో, లేదో, 1970లో యిచ్చిన తీర్పుకు 1972 అక్టోబర్‌లో యిచ్చిన తీర్పుకు యెంతవరకు సమన్వయం వుందో, న్యాయశాస్త్ర పండితులు చెప్పాలి. ఈ నెలలో యిచ్చిన తీర్పు ప్రకారం, "ముల్కీనిబంధనలు" ఒకే రాష్ట్రంలో, ఒక ప్రాంతంలోనే అమలులో వుంటాయి. అంతేగాక, యింకా విశదంగా చూస్తే, నివాస సంబంధమైన యోగ్యతలను బట్టి, యీవాడు గుల్బర్గాలోను, అవురంగాబాద్‌లోనూ, (యీ రెండూ కూడా పూర్వపు హైదరాబాద్ సంస్థానంలో భాగాలు. నివసించే వారికి, ఆంధ్రప్రదేశ్ రాజధాని నగరంలో ప్రభుత్వోద్యోగులకు గుంటూరు. అవంతి పూర్, నివాస యోగ్యులకంటే, యెక్కువ అర్హత వుంటుంది. ఈ పరిస్థితి, ఇటు తెలంగాణా వారుకాని, అటు రాయలసీమ ఆంధ్ర ప్రాంతంవారు కాని, కోరుకున్నదికాదు. ఆమోదించేది కాదు. అయితే సుప్రీమ్ కోర్టువారు, చట్టములు, నియమములు క్రమబద్ధతకు సంబంధించితీర్పు యిచ్చారుగాని, న్యాయము, ధర్మము అని నీతులు చెప్పలేదు. అది వారి కర్తవ్యము కాదు. అందువలనే, యీ ముల్కీ రూల్ అన్యాయంగా వున్నాయని వాదించినప్పుడు, ఆ విషయము చూడాలింది పార్లమెంటు అని వారు స్పష్టం చేశారు.

పాలకేతరమైనది

1959లో అమలులోకి వచ్చి, ప్రభుత్వోద్యోగములకు సంబంధించిన చట్టములో మూడవ క్లాజు చెల్లదని, 1970లో యిచ్చిన తీర్పుని పురస్కరించుకుని, ఆ చట్టములోని రెండవ క్లాజుకూడ చెల్లదని మాత్రమే 1972లో సుప్రీమ్ కోర్టువారు తీర్పు యిచ్చారు. ఆ రెండవ క్లాజు ప్రకారము, అదివరకే అమలులోవున్న నివాస యోగ్యతలకు సంబంధించిన నియమావళి రద్దు అయింది. అసలు ఆ క్లాజే రద్దు అయ్యేటప్పటికి, అదివరకు వున్న ముల్కీ నియమావళి మళ్లీ అమలులోకి వచ్చిందన్నమాట. భాషా ప్రయుక్త రాష్ట్ర పునర్వవస్థీకరణ వలన, అదివరకు అమలులోవున్న, ప్రాథమిక హక్కులకు భంగం కలుగరాదని కూడా వారు అన్నారు. సుప్రీమ్‌కోర్టు వారు యిచ్చిన తీర్పు కేవలము సాంకేతికమైనది. విద్యత్ కృషికి సంబంధించినది, రాజ్యాంగంలోని నిబంధనలను, కొన్ని చట్టములను వ్యాఖ్యానించుటకు సంబంధించినది మాత్రమే. అంతే కాని, ముల్కీ నియమావళి యొక్క ప్రశస్తత గురించి గాని, నాటిని సమర్థిస్తూ వ్యాఖ్యానించటం గాని జరుగలేదు. రాజ్యాంగము పొందుపరచిన, 14, 15, 16, నిబంధనల అంతర్యాన్ని అవగాహన చేసుకుని అందరకూ ఆమోదంగా వుండేరీతిగా సమానావకాశాలను కల్పిస్తూ, కలిసివున్న తెలుగువారి నందరిని మరింత సన్నిహితంగా సంఘటిత పరుచవలసిన బాధ్యత, నాయకులమీద ప్రభుత్వం మీద, ముఖ్యంగా పార్లమెంట్ మీద వున్నది.

మా ఊరి సమస్య

పెద్దాపురం చెరువు సమస్య

మా ఊరు పెద్దాపురం వరంగల్‌కి దాదాపు 8 మైళ్ల దూరంలో ఉంది ఈ వీడు నీటి ఎద్దడి చాలా అధికంగా ఉంది. ఊరికి రెండు చెరువులు ఉన్నాయి కాని మరమ్మత్తు లేక నీరు నిలవటం లేదు. వీటికి మరమ్మత్తు లేకపోవటం మా ఊరి సమస్య

చల్లా లక్ష్మీనారాయణ,
పెద్దాపురం సొస్టు, వయా ఆత్మకూరు
వరంగల్ జిల్లా.

కారుమూరు పంటలు

(11 రూపాయల బహుమతి పొందినవేఖ)

కారుమూరు పొలము చాలా భాగం ఉప్పుకాలువ అవతల వయిపే ఉంది. నీరు బాగాఉంటే రెండుమైళ్ళు తిరిగి రావలసి వస్తోంది. పంటల కాలంలో చాలా కష్టంగా ఉంటుంది మాకు పంటలు అవసరం దీనికి సమానా తయారయింది కాని నిర్మించే సూచనలు దూరంగా ఉన్నట్టున్నాయి,

వీకటి జవార్ధనరావు, నేలకొండపల్లి కాలూకా,
కారుమూరు పోస్టు, గుంటూరు జిల్లా.

బాగున్న గరంలో చవుక బియ్యం

రాజధానిలో ప్రభుత్వం నాలుగు తరుకు సదాయం కలవారికి చవుక బియ్యం అమ్ముతున్నారు ఇవి ఫుడ్ కార్పొరేషనువారి ధాన్యాగారములనుంచి ఉత్పన్నమయిఉంటాయి. ముక్కి పోయి, మట్టి కలిసి ఉంటాయి.

ఇది మా ఊరి సమస్యలలో ఒకటి.

నిమ్మగడ్డ సత్యప్రసాద్, స్టేట్‌బాంక్ కాలనీ,
1—10—164, హైదరాబాదు.

వాసిలి చెరువు

పదేళ సంవత్సరాల క్రితం నిర్మించిన మా చెరువు పూడిపోయి శిథిలావస్థలో ఉంది. నీరు లేక రైతులు బ్బంది పడుతున్నారు పెన్నానది మా ఊరికి మైలురూరంలో ఉంది. నదినుంచి కాలువతీసి చెరువు నింపితే మంచిది.

గంగా కొండయ్య,
వాసిలి పోస్టు. నెల్లూరు జిల్లా

ఆకాశవాణి

3-11-1972 శుక్రవారం

హైదరాబాద్ ఎ

405.4 మీటర్లు

7—04 కార్యక్రమ వివరణ 7—15 గాంధిమార్గము 7—25 సంకీర్తనం 7—45 గానసుధ : రాధ, జయలక్ష్మి 8—20 వచ్చతోరణం 8—25 ఎస్. ఎస్. శ్రీనివాస్ : వేణువు 9—00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ. 12—05 ఎస్. ఎస్. శ్రీనివాస్: వేణువు 1—10 చిత్రసీమ 1—30 తరుణి మండలి: స్త్రీల కార్యక్రమము 1—59 వాతావరణ సూచన 2—10 ప్రసార సమాప్తి.

సా. 5—30 విజయవాడవారి 5—55 సుభసంధారం 6—25 ప్రసార విశేషాలు 6—30 గ్రామసీమలు 6—55 పేద్ద సమాచారం 7—00 అవగ అవగ : కథావికి (పిల్లలకు) 7—15 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7—45 అభిప్రాయసేకరణ 8—00 నడుస్తున్న చరిత్ర 8—10 విరామసంగీతం 8—15 గానసుధ: మధురై మణి అయ్యర్ 9—15 ఎస్. ఎస్. శ్రీనివాస్: వేణువు 9—30 పతి తులసి: హరికథ: మదికొండ సత్యనారాయణశాస్త్రి 10—30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైదరాబాదు-బి

217.4 మీటర్లు

ఉ. 7—02 కార్యక్రమావలి 7—05 కర్ణాటక సంగీతం 7—20 పద్యాల పువ్వుల 7—30 ఫిల్మిగానే 7—50 రేడియో కళాశాల 8—10 కర్ణాటక సంగీతం 8.25 చిత్రసీమ 9—00 చందా హాస్పేస్: సారంగి 9—30 ప్రసార సమాప్తి.

మ. 2—00 చందా హాస్పేస్: సారంగి 2—20 ఫిల్మిగానే 3—02 ప్రసార సమాప్తి.

సా. 5—30 సుగం సంగీత్ 5—45 ఫిల్మిగానే 6—40 చైతన్య స్రవంతి 7.02 కార్యక్రమావలి 7—05 లలిత సంగీతం 7—20 కథాగీతిక 8—02 కార్యక్రమ విశేషాలు 8—35 సుగం సంగీత్ 9—00 నైరంగ్ 9—30 చందా హాస్పేస్: సారంగి 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు

ఉ. 7—04 కార్యక్రమ విశేషాలు 7.15 గాంధిమార్గము 7—25 ఎమ్. బాలమురళీ కృష్ణ 8—20 వచ్చతోరణం: కుటుంబ నియంత్రణా కార్యక్రమము 8—25 ప్రసార సమాప్తి.

మ. 11—45 చిత్ర తరంగిణి 12.05 పిక్ చిన్నమపులాలి: క్లారినెట్ 12—40 కార్మికుల కార్యక్రమము మీర్ జాన్ పులయ్య సీరియల్ నాటిక 1—10 పసిడిపంటలు 1—20 చిత్రతరంగిణి 1—30 తరుణి మండలి 1—59 వాతావరణసూచన 2.10 చిత్రతరంగిణి 2—30 ప్రసార సమాప్తి.

సా. 5—30 పిక్ చిన్నమపులాలి: క్లారినెట్ 5—55 సుభసంధారం 6—15 సానిక ప్రకటనలు 6—20 పద్యపఠనం 6—30 చిత్ర తరంగిణి 6—50 కబుర్లు 6—55 పేద్ద సమాచారం 7—00 జన మాధురి 7—15 పంటమలు 7—45 యువభారతి: ఫిల్మ్ సంగీతం 8—00 నడుస్తున్న చరిత్ర 8—10 ఈ మాసపు పాట: ఎవరు వెలిగించిరో రచన: మధురాంతకం రాజారాం 8—15 ఉభయకుశలోపరి 8—30 యువభారతి: జంతువులపంచ తిమింగలం—ప్రసంగం ఇ. ఎస్. ఆర్. కె. ప్రసాద్ 9—15 లలిత సంగీతం 9—30 హైదరాబాద్ వలె 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ

416.7 మీటర్లు

ఉ. 6—30 కార్యక్రమ వివరణ 6—35 గాంధి అంజలి 7—00 తమిల్‌మనం: ఇన్సైపాడల్‌గల్ ఎస్. ఎస్. మణి భాగవతార్ 7.25 మెల్లిసై —శీలావతి గోపాలకృష్ణన్ 7—45 పాల్గాట్ సుబ్రమణ్యఅయ్యర్ తిరువెళూర్ సుబ్రమణ్యం: వయొలిన్ పి. శ్రీనివాస్: మృదంగం 9—00 ప్రకటనలు 9—04 చిత్రగానం 9—30 ప్రసార సమాప్తి.

మ. 12—00 ప్రత్యేక కార్యక్రమాలు 12—04 రాజం వెంకటాచలం: గాత్రం 12—35 విరాజ సంగీతం 12—50 మెల్లిసై: ఎస్. సి. సౌందరవల్లి 1—00 ప్రకటనలు 1—30 టి. శివలింగం: నాదస్వరం 1—55 వాతావరణ సూచన 2—10 వార్తగోష్ఠి 2—30 టి. ఎస్. వాసుదేవన్ 3—00 ప్రకటనలు 3—04 రాజం వెంకటాచలం: గాత్రం 3—30 ప్రసార సమాప్తి.

సా. 5—00 ప్రకటనలు 5—04 టి. శివలింగం: నాదస్వరం 5—30 కార్మికుల కార్యక్రమము 6—05 కార్యక్రమ వివరణ 6—30 వాద్య సంగీతం 6—45 చిత్రగానం 7—30 వ్యవసాయదారులకు 8—00 ప్రకటనలు 8—04 నాటిక (తమిళం) 8—20 పరిచయం (తమిళం) 8—40 విరామ సంగీతం 8—55 మెల్లిసై 9—15 బన్సిసై లయవిన్యాసం: శ్రీ జయగణేశ తాళ విద్యాలయ 9—30 హరికథ (తమిళం) 11—00 ప్రకటనలు 11.0 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

మద్రాసు-బి

211.3 మీటర్లు

ఉ. 7—04 విరామ సంగీతం 7—0 సంగీతమంజరి ఎస్. జి. కిట్టప్ప 8—2 ప్రసార సమాప్తి.

మ. 12—40 పాఠశాలలకు: మధ్యప్రదేశ కవులు, వారి మూల్య గ్రంథాలు: శ్రీనివాస ప్రసంగం: వి. జయలక్ష్మి 1—00 కార్యక్రమ వివరణ 1—30 ప్రసార సమాప్తి. క్రమ వివరణ 1—30 ప్రసార సమాప్తి.

సా 6—00 [illegible] 30 [illegible] 7—15 [illegible] 7—30 [illegible] 8—20 [illegible] 11—00 ప్రసార సమాప్తి.

ముల్కీ నిబంధనలు—తెలంగాణా ఆంధ్ర ప్రాంతములను విభజించి పాలించుట

ముల్కీ నిబంధనలకు ఒప్పుకున్న పెద్ద మనుష్యులు వారిబృందము ప్రకారము రాజధానిలోని ఉద్యోగములలో ఉత్పన్నమైన కాలీలను క్రొత్తగా వచ్చిన వాటిని ఆంధ్ర, తెలంగాణాలకు 2:1 నిష్పత్తిలో నియమించుటకు అంగీకరించింది. ముల్కీ నిబంధనల ప్రకారము. ఉద్యోగముల నిచ్చుట, 2:1 పద్ధతి ప్రకారం ఉద్యోగముల నిచ్చుట సమన్యయము కాని పద్ధతులు కాని గత 10 సంవత్సరములలో ఉత్పన్నమైన సుమారు 90,000 ఉద్యోగములలో, సుమారు 10,000 మాత్రమే ఆంధ్రులకు యిచ్చి, తక్కిన 80,000 ఉద్యోగములను తెలంగాణా వారికి యిచ్చిరి. ఈ పద్ధతి 2:1 పెద్దమనుష్యుల ఒప్పందమునకు విరుద్ధము. ఆంధ్రులకు జరిగిన అన్యాయము యిచ్చట స్పష్టముగా కనబడుచున్నది.

విద్యార్థుల విషయము చూచిన, తెలంగాణేతర విద్యార్థులకు రాష్ట్ర రాజధానిలోని కళాశాలలలోను, ఉన్నత యింక యితర పాటశాలలలోను 3 శాతం సీట్లను మాత్రమే కేటాయించుట చాల విపరీతమైనది. ఇందువలన ఆంధ్రప్రాంతములోని విద్యార్థులకు, జంటనగరాలలో నివసించుచున్న విద్యార్థులకు స్వేచ్ఛగా రాజధాని విద్యాలయాలలో చదువుకొను భాగ్యము నన్నగిల్లిపోయినది.

అంతయేగాక ఆంధ్రప్రాంతము వారు రాజధానిలో వ్యాపారము చేయుటకు, యిండ్లు కట్టుకుని నివసించుటకు కూడ స్వేచ్ఛ లేకపోవుచున్నది. యీమధ్య గౌ. మంత్రి శ్రీ వెంకటరావుగారు పరిశ్రమల శాలలలోని ఉద్యోగములను, ఆ పరిశ్రమ ప్రాంతీయులకు మాత్రమే యివ్వవలయునని చెప్పియున్నారు. ఆంధ్రులకు వీవిధముగా చూచినా, రాజధానిలో స్థానము లేకుండా ప్రభుత్వము చేయుచున్నది.

రాష్ట్ర రాజధాని, రాష్ట్రమునకు తలవంటిది. గృహమునకు దీపము వంటిది. రాజధానిలో స్వేచ్ఛగా ఉపయోగములు అన్నిరంగములలో పొందు అవకాశము లేనప్పుడు, ఆంధ్రులకు రాష్ట్ర ప్రయోజనము చాల స్వల్పము. ఇది ఆంధ్రులకు అవమానము, చిన్నతనము.

ముల్కీ నిబంధనలు 1956 మంచి అమలులో మన్న పద్ధతిని ఆధారముగా తీసుకుని సుప్రీంకోర్టు ముల్క

కర్నూలు కడప కాలువ ఆక్విడక్ట్‌కు గండి

100 ఎకరాల వరిచేలు మునక

కర్నూలు, నవంబరు 1 : ఇకరాడకు సుమారు 18 మైళ్ల దూరంలో వంది కొట్కూరు తాలూకా అల్లూరు గ్రామం వద్ద కర్నూలు—కడపకాలువ ఆక్విడక్టుకు నిన్న గండిపడింది. సుమారు 100 ఎకరాల వరి చేలు మునిగి పోయాయి. గండిని పూడ్చి వేయడానికి పబ్లిక్‌వర్క్స్ శాఖ, రెవెన్యూశాఖ అధికారులు అక్కడకు వెళ్లారు. స్వ.వి

ప్రత్యేక రాష్ట్రం ఏర్పడితే మంచిది : చీరాల సభ అభిప్రాయం

(స్వకీయ విలేఖరి)

చీరాల, నవంబరు 1: ముల్కీ నిబంధనల నుంచి ఆంధ్రుల ప్రయోజనాలను పరిరక్షించడానికి శాశ్వత పరిష్కారాన్ని కనుగొనాలని చీరాల తాలూకా ఎన్. జి. ఓ. సంఘం విజ్ఞప్తి చేసింది. మొన్న రాత్రి జరిగిన సంఘం సమావేశానికి సంఘాధ్యక్షుడు శ్రీ సీహెచ్. వరసింహం అధ్యక్షత వహించారు.

సౌరభ్య సంఘం కార్యదర్శి శ్రీ జి. వి. రమణయ్య తెలంగాణా ఆందోళన పరితంగా సంభవించిన ఉద్యోగాల రిజర్వేషన్ చరిత్రను వివరించి, ప్రతి సారీ కూడా తెలంగాణా ఉద్యోగులే లాభం పొందుతున్నారని, అన్నారు. అర్ధ శతాబ్దంనాడు రూపొందించిన ముల్కీ నిబంధనలను రద్దు చేయక పోయినట్లయితే ఆంధ్రులకు జరగగల అన్యాయాల పట్ల సమావేశంలో ప్రసంగించిన వివిధ రాజకీయ పక్షాల ప్రతినిధులు, సంఘాల ప్రతినిధులు ఆందోళన వెలిబుచ్చారు. చాలామంది వక్తలు ఆంధ్రను ప్రత్యేక రాష్ట్రంగా చేయడం మంచిదని అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. చర్చలకు అన్ని పక్షాల ప్రతినిధులను ఆహ్వానించాలని ప్రభుత్వానికి వారు విజ్ఞప్తి చేశారు. దవర్జన్య చర్యలకు పాల్పడకుండా ఆందోళన కొనసాగించవలసిందిగా విద్యార్థులకు సలహా ఇచ్చారు. పట్టణంలోని రెండు కళాశాలలకు, మూడు ఉన్నత పాటశాలలకు చెందిన విద్యార్థులు నిన్న కూడా సమ్మెను శాంతియుతంగా కొనసాగించారు.

పెద్దాపురంలో సమ్మె

పెద్దాపురం, అక్టోబరు 31 : ఇక్కడి మహారాణికాలేజి, లూథరన్ హైస్కూల్, శ్రీ ముప్పన వీర్రాజు హైస్కూల్, ప్రభుత్వ బాలికోన్నత పాటశాలల విద్యార్థులు నేటికి ఆరు రోజులుగా సమ్మె చేస్తున్నారు.

విద్యార్థులు జట్లుగా ఏర్పడి బస్సులను, లారీలను ఆపుచేసి, వాటిపై ముల్కీ వ్యతిరేక నినాదాలు వ్రాసి, వదలి వేస్తున్నారు.

శాసన సభ్యుడు శ్రీ వంతం వర్మనాథం నేడొక ప్రకటన చేస్తూ ఎలిమెంటరీ పాటశాల విద్యార్థులకు సమ్మె అర్థంకాదనీ, అందుచేత వారిని బడులకు వెళ్ళనీయవలసిందనీ తూర్పుగోదావరి జిల్లా కాలేజి, హైస్కూల్ విద్యార్థులను కోరారు.

సోంపేటలో సమ్మె

సోంపేటలోని ప్రభుత్వ జూనియర్ కాలేజి విద్యార్థుల సంఘం శ్రీ అలిగి అప్పన్న అధ్యక్షతను సమావేశమై, ముల్కీ నిబంధనలను రద్దు చేసే వరకు సమ్మె కొనసాగించాలని నిర్ణయించారు. ఆంధ్రుల హక్కులను రక్షించాలని కూడా తీర్మానించారు. పట్టణంలోని అన్నివైస్కూల్స్‌ను, ఎలిమెంటరీ పాటశాలలను మూసివేశారు.

ప్రత్యేకాంధ్రరాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని నినాదాలు చేస్తూ రెండు వేల మంది విద్యార్థులు పురవీధులలో వూరేగింపు జరిపారు.

సోంపేట తాలూకాలోను, సుందరపేట, హిరిపురం, బారువ, మరమిశ్రయపల్లి ప్రాంతాలలోని సెకండరీ, ఎలిమెంటరీ పాటశాలల విద్యార్థులు కూడా మూడు రోజుల నుండి సమ్మె చేస్తున్నారు. ప్రముఖ ప్రదేశాలలోను, బస్సులైన, లారీలైన సమ్మె ప్రశాంతంగా కొనసాగించాలని కోరుతూ పోస్టర్లు అంటించారు.

మండపేట

మండపేట కళాశాల, హైస్కూలు విద్యార్థులు ఈ నెల 26 నుంచి సమ్మె చేస్తున్నారు. 27న పూర్తి హర్తాల్ జరిపారు. ముల్కీ సమస్య తేలేవరకు విద్యార్థులు సమ్మె చేయదలిచారు.

కంచికచర్ల

కంచికచర్లలోని జిల్లాపరిషత్ హైస్కూలు విద్యార్థులు గత ఆరు రోజులుగా సమ్మె చేస్తున్నారు. పట్టణ వీధులలో ముల్కీ వ్యతిరేక నినాదాలు చేస్తూ వూరేగింపులు జరుపుతున్నారు.

శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ

శ్రీశైలంప్రాజెక్టు హైస్కూలు విద్యార్థులు ఐదు రోజులుగా సమ్మె చేస్తున్నారు.

నందికొట్కూరు న్యాయవాదుల విజ్ఞప్తి

కర్నూలు, నవంబరు 1 : రాష్ట్ర సమైక్యత దృష్ట్యా ముల్కీ నిబంధనలను రద్దు చేయాలని నందికొట్కూరు న్యాయవాదుల సంఘం విజ్ఞప్తి చేసింది. ముల్కీ నిబంధనల పట్ల నిరసనగా జూనియర్ కళాశాలను, ఉన్నతపాటశాలను నిరవధికంగా మూసివేశారు.

ముల్కీ సమస్య :

గుంటూరు జిల్లా పెద్దల ధోరణి

గుంటూరు, నవంబరు 1 : ముల్కీ నిబంధనలపై యిచ్చినతీర్పువల్ల సముత్పన్నమైన సమస్యలను సమీక్షించి తగు తీర్మానాలు చేయడానికి నవంబరు 11, 12 తేదీలలో గుంటూరులో రాష్ట్రవ్యాపిత సభ జరుపడానికి యిటీవల ఒంగోలులో జరిపిన ఒక సమావేశంలో నిర్ణయించారు.

మహాసభ ఆహ్వాన సంఘం అధ్యక్షులుగా శ్రీ బెజవాడ గోపాలరెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ మాన్ పూడిబుషి అంతోటయ్యనాయుడు, శ్రీ వ్యంగార్, తెన్నేటి విశ్వనాథం గార్లను ఎన్నుకున్నారు.

కార్యదర్శులుగా శ్రీ ముప్పా నారాయణరావు, శ్రీ పుల్లారావు వెంకటరత్నం ఎం. ఎ., శ్రీ జూపూడి యజ్ఞనారాయణ ఎం. ఎల్. సి. శ్రీ పిడుపర్తి గంగాధరరెడ్డి, శ్రీ ఎం. వి. శేషచలంలను క్యూరేటర్లుగా ఏర్పాటు చేశారు.



ARS RTC

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్

వేలము అమ్మకము

హైదరాబాద్ నందు 57 పనికిరాని బండ్లు
విజయవాడయందు 50 పనికిరాని బండ్లు మరియు
హైదరాబాద్ మరియు విజయవాడ యందుగల
పనికిరాని సామగ్రులు అమ్మకము

తేది 13 మరియు 14 నవంబరు 1972 నాడు హైదరాబాద్‌నందున్నూ మరియు తేది 16 మరియు 17 నవంబరు 1972 నాడు విజయవాడయందున్ను స్ప్రింగ్ షీట్స్, పనికిరాని రేడియేటర్లు, పనికిరాని బేరింగులు, బేకు డ్రమ్ములు ఎస్. ఐ. పంపులు ఎలెక్ట్రికల్ విడిభాగములు, ఫ్లైవీల్ హౌసింగ్, ఇత్తడి స్క్రాప్ బస్ బాడీలు, ఇంజనులు, అల్యూమినియం స్క్రాప్, ఎం. ఎస్. స్క్రాప్, ఆర్. ఎం. వి. విభాగములు. 205 లీటర్ల కెపాసిటీగల ఖాళీ పీపాలు, ఉపయోగించబడిన ఇంజను ఆయిల్, 900—20 మరియు 825 x 20 సైజులు గల ఉపయోగించబడిన వేల సంఖ్యలో ఉన్న మోటారు టైర్లు, ట్యూబులు మరియు ఫ్లాప్సు, ఖాళీ టిక్కెట్లు, రోల్సు, పనికిరాని పేపరు వగైరా వేలములో అమ్మబడును. ఇంతకుముందు వార్తాపత్రికలలో ప్రకటించబడిన వేలము మరియు టెండరు—కమ్—వేలము అన్నింటిని రద్దు చేస్తూ ఈ ప్రకటన జారీచేయడమైనది.

జనరల్ మేనేజరు

భారత్ హెవీ ప్లేట్ & వెజిల్సు లిమిటెడ్
(భారత ప్రభుత్వ యూజమాన్య సంస్థ)
విశాఖపట్నం.

టెండరు నోటీసు

విశాఖపట్నం టౌనుమండి మా ఫ్యాక్టరీకి, మరియు ఫ్యాక్టరీ నుండి విశాఖపట్నం టౌనుకు బి. హెచ్. పి. వి. ఉద్యోగులను చేర్చుటకున్నూ, మరియు యెప్పుడు కప్పుడు కొరకుగా తెలియజేయబడు యితర డ్యూటీలను చేయుటకు కాంట్రాక్టు క్యారేజీలను కావలసినవారి నీలుచేసిన టెండర్లు ఈ క్రింది వంతకుమందారునికే దాఖలుచేయ గోరబడుచున్నవి.

టెండర్లు పెట్టదలచినవారు, యీ క్రింది వివరముల ప్రకారము తమ టెండర్లు లోత్ చేయ గోరబడుచున్నారు.

1. కాంట్రాక్టు బిడ్డను నడుపుటలోగల అనుభవము.
2. లభించగల బస్సుల సంఖ్య వివరములు.
3. కిలో మీటరు మొత్తము రేటు / బస్సు ఒకటి మొత్తము రేటు.
4. దినము ఒకటికి అంగీకరించబడగల కనీస మైలేజి.

ఈ కాంట్రాక్టు నడుపుటకు సంబంధించిన జనరల్ టర్మ్సు మరియు కండిషన్స్, ఈ క్రింది వాటిమండి పనిదినములలో యెవాడైనా ఉదయం 9—30 మరియు సా: 6 గంటల మధ్య తేది 14—11—1972 నాడు పొందవచ్చును. సక్రమముగా భర్తీచేసిన టెండర్లు సీల్డ్ కవరులో వుంచి, వదరు కవరుమీద "కాంట్రాక్టు కారేజీలు నడుపుటకు మరియు" అని వ్రాసి యీ క్రింద వంతకుమందారునికి తేది 15—11—1972 సా: 3 గంటలకు, లేక అంతకు ముందుగా చేరునట్లు పంపవలెను. టెండర్లు హాజరైయున్న టెండరర్లు యెదుట అదే దినము సా: 3 గంటలకు తెరువబడును.

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరు,
భారత్ హెవీ ప్లేట్ & వెజిల్సు లిమిటెడ్
బి. హెచ్. పి. వి. పోస్టు ఆఫీసు.
విశాఖపట్నం—12 (ఏ. పి.)

గొప్ప ప్రజాదరణగల పోటీ

ఎంట్రీ ఫీజు లేదు —మీరు కూడా ఒక బహుమతి తప్పక గెలుపొందగలరు:



మొదటి బహుమతి : ఒక టెలివిజన్ సెట్ లేక ఒక టేప్ రికార్డరు.
2 వ బహుమతి : (20) ప్రిన్స్ మేజర్ హి—ఫి—అల్ వరల్డ్ 4 బ్యాండ్ ట్రాన్సిస్టర్, ఖరీదు రు.450
3 వ బహుమతి : (75 లేక అధికంగా) ప్రిన్స్ మేజర్ టి—అల్ పోర్టబుల్ 4 బ్యాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్. ఖరీదు రు. 250.
4 వ బహుమతి : (50) ప్రిన్స్ జూనియర్ ఆల్ వరల్డ్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్, ఖరీదు రు.150

పైన చూపబడిన గళ్ళలో 10(పది) మండి 25(ఇరవై ఐదు) వరకు గల అంకెలను అడ్డంగా నిలువుగా లేక ఎదురెదురు మూలలు ఎట్లుకూడినా మొత్తం 70(డెబ్బై) వచ్చునట్లు చేయవలెను. ఒక్కొక్క అంకెను ఒకమారు మాత్రమే ఉపయోగించవలెను.

ఎంట్రీఫీజు : ఎంట్రీఫీజు లేదు. ఇది ఒక ప్రిన్స్ ట్రాన్సిస్టర్స్ ప్రజాదరణకై నడుపబడు పోటీ మాత్రమే.

ఎంట్రీలు పోస్టు చేయుటకు ఆఖరుతేది 14—11—72. ఫలితములకు తేది 19—11—72. బహుమతులకు 66 మొత్తపుగల సమానా.

9	24	21	12
19	14	15	18
16	17	20	13
22	11	[illegible]	[illegible]

నిబంధనలు : (1) ఎంట్రీలను పంపుటకు పోస్టు కార్డుమీద మాత్రమే వ్రాయబడును. (2) సవరణలు దిద్దుట గలవి అంగీకరింపబడవు. (3) ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది, చట్టబద్ధమైనది. ఈ పోటీ విషయంలో ఇది యొక ముఖ్యమైన షరతు. (4) ఎంట్రీల యొక్క సక్రమము అఫీషియల్ సీల్డు సొల్యూషన్‌లో పరిపోల్చి జాగ్రత్తగా చూడబడును. (5) మొదటి బహుమతి (1) మా అఫీషియల్ సీల్డు సొల్యూషన్‌తో సక్రమంగామున్నట్లు కనుగొనబడిన దానికి ఇవ్వబడును. (6) రెండవ బహుమతి (20) పైన అడ్డముగామన్న మూడువరుసలతో సమానంగా నున్నవాటికి ఇవ్వబడును. (7) మూడవ బహుమతి (75 లేక అధికంగా) మా అఫీషియల్ రిజల్టు యే వరుసలో గాని, యే అంకెగాని మామముగా మన్నవానికి యివ్వబడును. (8) నాలుగవ బహుమతిని ఈ డ్రాలో అదృష్ట వంతులుగా గుర్తించబడిన (50) ఎంట్రెస్ట్స్‌లకు యివ్వబడును. (9) గెలుపొందిన వారు, పదరు బహుమతులను పొందుటకు పోస్టేజి, ప్యాకింగు లైసెన్సు ఫీజు వగైరాలను చెల్లించవలెను. (10) 3 మరియు 4 వ బహుమతులు పొందినవారు పైన తెలుపబడిన ఖర్చులతో కూడా ట్రాన్సిస్టర్ ఖరీదులో సగము చెల్లించవలెను. మరియు మా నిబంధనలకు లోబడియుండవలెను. బహుమతులు సగదురా యివ్వబడును. (11) ఫలితములు ఎక్స్ ప్రెస్ డెలివరీలో పంపుటకు 50 పైసల స్టాంపులు పంపవలెను. (12) మీ అడ్రసు ఇంగ్లీషు లేక హిందీలో మాత్రమే వ్రాయాలి. (13) ఒక కుటుంబము ఒక ఎంట్రీ మాత్రమే పంపవలెను. (14) కటింగ్సు లేక నిబంధనల కాపీ భవిష్యత్తులో ఉపయోగములకు ఉంచుకోండి

Director - Contest Department
Bestley Enterprises
Post Box 1588, DELHI-6.

రాష్ట్రాలమధ్య అణువిద్యుచ్ఛక్తి పంపిణీకి నిర్దిష్టవిధానం: డా. కె.ఎల్. రావు వివరణ

బెంగుళూరు, నవంబరు 1: రాష్ట్రాల మధ్య అణువిద్యుచ్ఛక్తి పంపిణీ సమస్యకు సంబంధించి, నిర్దిష్టమైన విధానం రూపొందించబడిందని, కేంద్ర నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డాక్టర్ కె. ఎల్. రావు నిన్న రాత్రి ఇక్కడ తెలియజేశారు.

విద్యుచ్ఛక్తి కొరత గురించి దక్షిణ ప్రాంత రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం ఆఖరున, డాక్టర్ రావు విలేఖరులతో మాట్లాడుతూ, అణు విద్యుచ్ఛక్తిని ఇరుగు పొరుగు రాష్ట్రాలు సమంగా పంచుకోవాలనీ, అణు విద్యుత్ కేంద్రాల నిర్మాణానికి ద్రవ్యం పూర్తిగా కేంద్రంనే వెచ్చించబడుతున్నదని తెలియజేశారు.

ఉదాహరణకు, తారాపూర్ అణు విద్యుత్కేంద్రం ఉత్పత్తి చేసే విద్యుచ్ఛక్తిని మహారాష్ట్ర, గుజరాత్ రాష్ట్రాలు రెండూ పంచుకోవాలని ఆయన అన్నారు.

రైలు ద్వారా బొగ్గును రవాణా చేసే ఇబ్బందిని నివారించడానికి, బొగ్గు గని ప్రాంతాలలో 2 వేల నుంచి 3 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి థర్మల్ కేంద్రాలను నెలకొల్పే విషయం ఆలోచనలో ఉన్నదని, డాక్టర్ రావు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో రెండు విద్యుత్ కేంద్రాలు నిర్మించబడుతున్నవనీ, అయితే ఒక దానిలో, యంత్రాలు సిద్ధంగా ఉన్నా, సివిల్ పనులు పూర్తి కాలేదనీ, మరొక కేంద్రంలో సివిల్ పనులు అయాయి కాని, యంత్రాలు సిద్ధం కాలేదని డాక్టర్ రావు అన్నారు. వచ్చే మార్చినాటికి ఈ రెండు విభాగాలలోను పని ప్రారంభం అయేట్లు చర్యలు తీసుకొనుటకు నిర్ణయించబడిందని అన్నారు. ప్రస్తుతం మైసూరులో కూడా విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడిందనీ, ఈ స్థితిలో ఆంధ్రప్రదేశ్ తన అవసరాలకు, మైసూరుపై ఆధారపడవలసి వస్తున్నదని, ఆయన అన్నారు.

—:o:—

ముల్కీ నిబంధనలకు నిరసన

మచిలీపట్టణంలో బహిరంగసభ

మచిలీపట్టణం, నవంబరు 1 : ముల్కీ నిబంధనలకు నిరసనగా, ఆందోళన సాగిస్తున్న మచిలీపట్టణం విద్యార్థి ఐక్యకార్యాచరణ సంఘం ఆధ్వర్యాన స్థానిక మున్సిపల్ పార్కులో ఇటీవల జరిగిన బహిరంగ సభ జరిగిన అనంతరం ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు గడ్డిబొమ్మను దహనంచేశారు. బహిరంగ సభకు మాజీమ్యునిసిపల్ చెయిర్మెన్ శ్రీ సన్నాల వేణుగోపాలరావు అధ్యక్షత వహించారు.

శ్రీ వేణుగోపాలరావు న్యాయవాదులు శ్రీయుతులు పేర్ని కృష్ణమూర్తి, తూమాటి బాలకోటేశ్వరరావు, విద్యార్థి నాయకులు శ్రీయుతులు కులశేఖరరెడ్డి, అడుసుమిల్లి వారాయణరావు, కలపాల విద్యాసాగర్, సీహెచ్. ప్రసన్నాంజనేయులు, ముల్కీ నిబంధనలు రద్దు చేయాలని ప్రసంగించారు.

ముల్కీ నిబంధనలు రద్దు చేయబడేదాకా విద్యార్థుల సమ్మె కొనసాగించాలని ఒక తీర్మానం ఆమోదించారు.

అంతకుముందు ప్రధానవీధులగుండా, పి.వి. డౌన్, డౌన్, ముల్కీ నిబంధనలు డౌన్, డౌన్ మొదలైన నినాదాలు చేస్తూ విద్యార్థులు వూరేగింపు సాగించారు. (స్వ.వి.)

పొగాకు పండించే వ్యవసాయదారులందరికీ ముఖ్యమైనవార్త





Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna, Vijayawada. Phones: 75667 & 75226.

దీపావళి అభినందనలు

ఫ్యూమ సరిత పైనలిస్ట్ ఒమేగా

కరోనా పాదరక్షలు

కరోనా సాహు కం. లి., 221, దాదాభాయ్ నౌరోజి రోడ్, బొంబాయి-1

RIYARS-CO. 262 TL

లోక్‌సభ స్థానాల పెంపుదలకు ప్రధాన వామపక్షాల సుముఖత

న్యూఢిల్లీ, నవంబరు 1 : దేశ జనాభా పెరిగినందున లోక్‌సభ సభ్యుల సంఖ్యను పెంచాల్సిన ప్రతిపాదనసమ్మతమైన వామపక్ష ప్రతిపత్తాలు బలపర్చాయి. అయితే ఈ పెంపుదల ఎంత మేరకు ఉండాలనే అంశంపై అభిప్రాయభేదాలు వచ్చాయి.

లోక్‌సభ సభ్యుల సంఖ్య పెంచవలసిన అగత్యం లేదని స్వతంత్రపార్టీ భావించగా, ఈ ప్రతిపాదనను జనసంఘం, సంస్థా కాంగ్రెసు, బి. కె. డి., సోషలిస్టుపార్టీలు, కొందరు ఇండిపెండెంట్లు వ్యతిరేకించారు.

ఈ అంశంపై సర్వసు నిన్న వివిధ పార్టీల నాయకులు సమావేశాన్ని ప్రధాని ఏర్పాటు చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం ఇంత వరకు ఎట్టి నిర్ణయం చేయలేదనీ, అయితే ఈ సమావేశంలో వెల్లడయిన అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వము త్వరలో ఒక నిర్ణయం చేయగలదనీ, శ్రీమతి గాంధి తెలిపారు.

లోక్‌సభలో సభ్యుల సంఖ్యను పెంచాల్సిన ప్రతిపాదనను సి. పి. ఐ., సి. పి. ఎం., డి. ఎం. కె., కేరళ కాంగ్రెసు, ముస్లింలీగు నాయకులు బలపర్చారు. అయితే ఎన్నికల పద్ధతిని పూర్తిగా సంస్కరించాలని కూడా వారు అభిప్రాయపడ్డారు.

వోటరు కనీస వయస్సును 21 నుండి 18కి తగ్గించాలని, ఏడు లక్షల జనాభాకు ఒక సభ్యుడు చొప్పున లోక్‌సభలో సభ్యుల సంఖ్యను పెంచాలని సమ్యూనిస్టు నాయకులు శ్రీ భూపేష్‌గుప్తా, శ్రీ హిరేన్‌ముఖర్జీలు కోరారు.

అస్సాంలో భాషాపరమైన అల్పసంఖ్యాక పట్టు పెట్టిన నాయకుడు శ్రీ సమర్‌గుహ పెట్టిన ఆందోళనను ప్రధాని, ఆవిడ సహచర మంత్రులు, ఇతర పార్టీల నాయకులు సంప్రదించారు.

రాష్ట్ర నాయకులతో కేంద్రం చర్చలు జరుపుతున్నదనీ, భాషా సమస్యకు ఒక పరిష్కార మార్గాన్ని కనుగొనటానికి కృషి చేస్తున్నదనీ ప్రధాని తెలిపారు.

ధరల పెరుగుదల

డి. ఎం. కే. నాయకుడు శ్రీ కె. సుబ్బా హార్డన్‌తో సరికొంతమంది నాయకులూ దేశంలో ధరల పెరుగుదలపై ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ పరిస్థితిని ఎదుర్కొనటానికి తీసుకొంటున్న చర్యలను గూర్చి కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ సంక్షిప్తంగా వివరించారు.

కొన్ని రాష్ట్రాలలో కురుస్తున్న వర్షాల వలన పంటకు కలిగిన నష్టం ఆందోళన కలిగించేంతగా లేదని శ్రీ చవాన్ అన్నారు. ఎరువుల దిగుమతికి అవసరమైన నిధులను కేంద్రం సమకూరుస్తుందని అయన హామీ ఇచ్చారు.

మూడు సంవత్సరాల తరువాత దేశం సర్దార్ పటేల్ శతజయంత్యుత్సవాలను జరుపుకొంటుందని శ్రీమతి గాంధి చెబుతూ, ఈ ఉత్సవాలకై ఒక సమ్మాన సంఘాన్ని నెల కొల్పటం మంచిదని సూచించారు.

—:o:—

రాజమండ్రిలో కుండపోత

సినీకళాకారుల ప్రదర్శనకు అంతరాయం

రాజమండ్రి, నవంబర్ 1 : దుర్భిక్ష బాధితుల సహాయార్థం సినిమా కళాకారులు నిన్న సాయంకాలం ఇక్కడ మునిసిపల్ స్టేడియంలో వినోద ప్రదర్శనలు ఇవ్వ ప్రారంభించిన పది నిముషాలలో కుంభవృష్టిగా వర్షం కురియడంతో కార్యక్రమానికి తీవ్రమయిన అంతరాయం కలిగింది.

స్టేడియం రోడ్డుమీద తకటాలు కూడా వెళ్ళ వీలులేనంతగా వర్షం కురిసింది. వందలాది ప్రేక్షకులు నిలువునా తడిసి ఇండ్లకు వెళ్ళవలసి వచ్చింది. ఈ వినోద ప్రదర్శనకు టిక్కెట్ల అమ్మకం ద్వారా లక్షా 70 వేల రూపాయలు వసూలు అయినట్లు తెలిసింది. (స్వ.వి.)

సినిమా ప్రకటనలు

తప్పక చూడండి !

నేడే చూడండి!
విజయవాడ అలంకార్‌లో
చలం సమర్పించు
శ్రీ రమణ చిత్రవారి
మట్టిలో మాణిక్యం
చలం, భానుమతి, జమున మొ.వారు

15 కృష్ణ సమర్పించు జయప్రద పిక్చర్స్ వారు పండంటి కాపురం
విడుదల: జి.హనుమంతరావు
శ్రీదేవి థియేటర్లు, శ్రీలక్ష్మీథియేటర్ విజయవాడ

విజయవాడ...మారుతీలో
133 వ రోజు
సుశ్రీ వారి
మానవుడు-దానవుడు
శోభన్‌బాబు, శారద.

నేడే బూడండి!
శ్రీలక్ష్మీ ప్రొడక్షన్స్
పాపం పసివాడు
(ఈస్ట్‌మన్ కలర్)
లక్ష్మీ ఫిలింస్

శేష వెదుకలు!
ఉదయం ఆటతో అన్నిఆటలకు అడ్వాన్సుబుకింగు కలవు!
విజయవాడ : శ్రీవెంకటేశ్వర—A.C
వైజాగ్ : జగదాంబ 70.M M.A.C
కాకినాడ : స్వప్న—A.C
గుంటూరు : రంగమహల్
మనోజ్ కుమార్ సమర్పించు
సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్
షోర్
ఈస్ట్‌మన్ కలర్
శ్రీ పెంకు రమణ రిలీజ్
నిర్మాత: శ్రీ రమణ మూవీస్



అభ్యుదయ పథంలో ఆంధ్రప్రదేశ్!

భారతదేశంలోని రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ అక్షరక్రమంలో మొదటిది.
అలాగే అనేక అభివృద్ధి రంగాలలో కూడా ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉంది.
భాషా ప్రాతిపదికతో ఏర్పడిన తొలి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే.
పంచాయితీరాజ్య వ్యవస్థకు తొలి రూపురేఖలు దిద్దిన ఘనత కూడా ఆంధ్రప్రదేశ్‌దే.
దేశంలో మొత్తంమీద ఆంధ్రప్రదేశ్ విస్తీర్ణంలో అయిదవది. జనాభాలో నాల్గవది.
కృష్ణా—గోదావరి జీవనదీ జలాలూ, అపారమైన ఖనిజ సంపదా కలిగిన
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి పదహారు ఏండ్లు అయింది.
ఆంధ్రప్రదేశ్ ప్రధానంగా వ్యవసాయ రాష్ట్రం.
భవిష్యత్తు మీద ప్రగాఢమైన విశ్వాసంతో పరిశ్రమల రంగంలో కూడా ఆంధ్రప్రదేశ్ ముందంజవేస్తున్నది.
హైదరాబాద్ నగరమూ, పరిసర ప్రాంతాలూ, విశాఖపట్నం, రామగుండం, కొత్తగూడెం ప్రాంతాలలోని
పారిశ్రామిక వాతావరణం కొత్త కొత్త పరిశ్రమలకు ఆకర్షణీయంగా అభివృద్ధి చెందుతున్నది.
విదేశీయుల పరిపాలనలో తెలుగు ప్రజల ఐక్యత విచ్ఛిన్నమయింది.
ఒకే భాష, ఒకే లక్ష్యం ఒకే భవితవ్యం— అనే ఆదర్శాలు 4.4 కోట్ల తెలుగు ప్రజలు
విస్తృత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఐక్యంగా ఉండడం శ్రేయస్కరం అని ఉద్బోధిస్తున్నాయి.
రాష్ట్రంలో లభించే వనరులను ఎక్కువగా వినియోగించుకోవడానికి రాష్ట్రంలోని
వివిధ ప్రాంతాల ప్రజలు వాటి ప్రయోజనాలను సమంగా పొందడానికి ఒకరికొకరు చేదోడువాదోడుగా
సమన్వయపూర్వకమైన అభివృద్ధి సాధించడానికి అన్ని ప్రాంతాలు ఐక్యంగా ఉండడం అవసరం.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార పౌర సంబంధ, యాత్రిక శాఖా డైరెక్టరువే ప్రకటితము

2 వ వారం
శ్రీ ఉమా ప్రొడక్షన్స్
కత్తుల రత్తయ్య
నిర్మాత N.N. భట్ • డైరెక్షన్: K.S.R. దాస్
(ఈస్ట్‌మన్ కలర్)



రామకృష్ణా • ఎన్.ఏ.టి. కంబైన్స్ వారి
కులగౌరవం
3 వ వారం
కథా విధానము: చిత్రీకరణ పర్యవేక్షణ: యన్.టి.రామారావు, బి.ఏ. • నిర్మాత: త్రివిక్రమరావు
ఛాయాగ్రహణం: మార్కస్ బార్ట్లే • దర్శకత్వం: వేకటి శివరాం, బి.ఏ.
ఆంధ్ర, సీడెడ్, విజయా, సైజాల: శ్రీనివాసనలతో అర్పిస్తారు